TGTEL/25/A410

# తెలంగాణవీణ

మీ గళానికి మా కలం




epaper.telanganaveena.in | హైదరాబాద్ | ఎడిటర్ : కె. శ్రీనివాస్ | సంపుటి:01 సంచిక:40 | ఆదివారం 25 జనవరి 2026 | పేజీలు : 08 | వెల: రూ. 3/-

### కాంగ్రెస్ బిఆర్ఎస్ ఇద్దరూ

## దోపిడీ దారులే

సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

ఉమమడి ఎపిని మించి సింగరేణి గనుల దోపిడీ

మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్,జనవరి24 (తెలంగాణ వీణ):**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని ఆరోపించారు.

### అమెరికా నుంచి సిఎస్‌కు

# రేవంత్ ఆదేశాలు

### యధాతథంగా టిహబ్ కార్యాలయం

### ప్రభుత్వ కార్యాలయాల మార్చవద్దన్న సిఎం

**హైదరాబాద్,జనవరి24(తెలంగాణ వీణ):**



టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అంశంపై సీఎస్ రామకృష్ణారావుకు అమెరికా నుంచి ఫోన్ చేసి సీఎం మాట్లాడారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను టీహబ్‌కు మారుస్తున్నారనే వార్తలను ఖండించారు. టీహబ్‌లో ఇతర ఆఫీసులు ఉండకూడదని ఆదేశించారు. అలాంటి ఆలోచనలు అధికారులు విరమించుకోవాలన్నారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులను ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు.టీ హబ్ ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై ముఖ్యమంత్రి స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు.





# 50 కోట్లతో

### భక్తుల కోసం స్నానఘట్టాల ఏర్పాటు

### మేడారం జాతరకు భారీగా తరలుతున్న జనం





**ములుగు,జనవరి24 (తెలంగాణ వీణ):**

మేడారం జాతరలో సందడి నెలకొంది. భారీగా ప్రజలు తరలి వస్తున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా రూ. 50 కోట్ల నిధులతో స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు. మహా జాతరకు మరోమూడు రోజుల వ్యవధే ఉంది. ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున మేడారం తరలివస్తున్నారు.

## సింగరేణిపై కిషన్ రెడ్డి విచారణను

# స్వాగతిస్తున్నాం

- మేడారం జాతరకు తరలుతున్న జనం
- సింగరేణిపై దుష్ప్రచారం...కట్టుకథలు
- సైట్ విజిట్ నిబంధన గతంలో ఉన్నదే
- ఎవరి ప్రయోజనం కోసం..ఎవరు చేస్తున్నారు
- ఒకరు కథనం..మరోకరు లేఖ...ఇంకొకరు విచారణ
- వీరికి ఉన్న సంబంధం ఏమిటో ప్రజలకు తెలియాలి
- అన్ని వ్యవహారాలపై విచారణ జరగాలన్నదే తన అభిప్రాయం
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,జనవరి24(తెలంగాణ వీణ):**

హైదరాబాద్, జనవరి 24: సింగరేణి పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు రాతలు రాస్తున్నారని, ఈ నినాదాల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? అంటూ ప్రశ్నలు సంధించారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ, కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహించారు. శనివారం నాడు ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిపై కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.



### కేవలం సినీ గ్లామర్‌తో

## విజయం సాధించలేరు

రాజకీయాల్లో రాణించడానికి సత్తా ఉండాలి

అందరిని మించిన గ్లామర్ ప్రధాని మోడీది

కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

**విశాఖపట్టణం,జనవరి24(తెలంగాణ వీణ):**

సినిమా గ్లామర్‌తో మాత్రమే రాజకీయాల్లో విజయం సాధించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక, దేశంలో సినీ స్టార్లను మించిన స్టార్ ప్రధాని నరేంద్ర మోడీ అని శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు.

### కుటుంబ సభ్యుల ఫోన్లనే


## ట్యాప్ చేయించిన ఘనుడు కెటిఆర్

కవిత విమర్శలకు సమాధానం చెప్పాలి: మంత్రి సీతక్క

**మహబూబాబాద్,జనవరి24 (తెలంగాణ వీణ):**



సొంత చెల్లెనే మోసం చేసిన వ్యక్తి కేటీఆర్ అని మంత్రి సీతక్క విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు పోయి సిగ్గు లేకుండా మాట్లాడొద్దని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంటి అల్లుడు ఫోన్నే ట్యాపింగ్ చేశారని కేసీఆర్ బిడ్డ కవిత ఆరోపిస్తుంది.. బీఆర్ఎస్ నేతలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం సీతక్క మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల గోసను అర్ధం చేసుకొని సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 24 గంటలోనే మహిళలకు ఫ్రీబస్ ఏర్పాటు చేశామని చెప్పారు.





### దేశవ్యాప్తంగా

# 18వ రోజ్‌గార్ మేళా

### 61,000 మందికి నియామక పత్రాలు అందించిన మోడీ

**న్యూఢిల్లీ,జనవరి24 (తెలంగాణ వీణ):**

దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. కొత్తగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా 45 కేంద్రాల నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మొత్తం నియామకాల్లో 49,200.. హోంమంత్రిత్వ శాఖ, పారామిలిటరీ దళాలకు సంబంధించినవని తెలిపారు. మహిళా కానిస్టేబుల్స్ భారీగా నియమితులవు తున్నారని, గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వం అనేక సౌలభ్య చర్యలు తీసుకున్నందు వల్ల ఇది సాధ్యమైందని వివరించారు. బీఎస్ఎఫ్ మహిళా దళాలు సరిహద్దుల్లో జీరో లైన్ వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్ డే పరేడ్‌లో సీఆర్‌పీఎఫ్ పురుష దళానికి మహిళా అసిస్టెంట్ కమాండెంట్ నాయకత్వం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ నిబద్ధతను చాటి చెబుతోందని మోదీ పేర్కొన్నారు. ఈ మేళాల ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలకు పైగా నియామక పత్రాలు విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు.. హోం వ్యవహారాలు, ఆరోగ్యం, ఆర్థిక సేవలు, ఉన్నత విద్య విభాగాలతోపాటు ఇతర శాఖల్లో ఈ నియామకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించారు.

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### 27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

**న్యూఢిల్లీ,జనవరి24 (తెలంగాణ వీణ):**


పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని పరభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బ్జడెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి.

### చైనాకు బలైపోతావ్

# జాగ్రత్త !

### కెనడాను హెచ్చరించిన ట్రంప్

**వాషింగ్టన్,జనవరి24(తెలంగాణ వీణ):**



మిసైల్ రక్షణ వ్యవస్థ గోల్డెన్న్ డోమ్ ఏర్పాటు ప్రతిపాదనలను కెనడా వ్యతిరేకిస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో ఒక రోజు కెనడా చైనాకు బలైపోతుందని వ్యాఖ్యానించారు. చైనాతో దౌత్య, వాణిజ్య బంధాల బలోపేతానికి కెనడా ప్రయత్నిస్తున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరిక చేయడం గమనార్హం. గ్రీన్‌లాండ్‌కు రక్షణగా గోల్డెన్ డోమ్ ఏర్పాటును కెనడా వ్యతిరేకిస్తోంది. కెనడాకూ ఈ వ్యవస్థతో రక్షణ లభించే అవకాశం ఉన్నా అడ్డుకుంటోంది. ఇది చాలదన్నట్టు వారు చైనాతో వాణిజ్యానికి మొగ్గచూపుతున్నారు. ఒప్పందం కుదిరిన మొదటి సంవత్సరం లోనే వారు చైనాకు ఆహారమైపోతారని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ హెచ్చరించారు. అమెరికా భద్రతకు గ్రీన్‌లాండ్ కీలకంగా మారిందని చెబుతున్న ట్రంప్ అక్కడకు కూడా గోల్డెన్ డోమ్ రక్షణను విస్తరిస్తామని చెబుతున్నారు. అయితే, కెనడా మాత్రం ట్రంప్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తోంది. గోల్డెన్ డోమ్ ప్రతిపాదన తమ ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించేలా ఉందని అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. చైనాతో వాణిజ్య సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు కూడా కెనడా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కెనడా, అమెరికాల మధ్య కొంత కాలంగా అసలేమాత్రం పొసగని విషయం తెలిసిందే.

# సింగరేణిపై కిషన్ రెడ్డి విచారణను స్వాగతిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

'ఒకరు కథనం రాశారు, మరొకరు లేఖ రాశారు, ఇంకొకరు విచారణకు ఆదేశించారు, ఈ ముగ్గురికీ ఉన్న సంబంధం ఏంటి' అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సింగరేణి అటానమస్ సంస్థ అని, అన్ని నిర్ణయాలు వారే తీసుకుంటారని భట్టి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రావడం, విచారణ జరిపించడాన్న స్వాగతిస్తున్నామని చెప్పారు. సింగరేణిలో తాను వచ్చాకే సైట్ విజిట్ నిబంధన వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు రావాలని, ప్రజలకు తెలియాలని చెప్పుకొచ్చారు. 2018లోనే సైట్ విజిట్ నిబంధనను కోల్ ఇండియా తీసుకొచ్చిందని, 2021లో ఎన్ఎమ్‌డీసీ కూడా అమలు చేసిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 2023లో సింగరేణిలోనూ సైట్ విజిట్ కండీషన్ అమల్లోకి వచ్చిందని, సీఎమ్‌పీడీఐ డాక్యుమెంట్‌లో సైట్ విజిట్ తప్పనిసరని ఉందని చెప్పారు. 2018, 2021లో డిప్యూటీ సీఎం భట్టి లేదని, కాంగ్రెస్ లేదని ఆయన గుర్తు చేశారు. దేశంలోని పలు కేంద్ర, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ అమలు చేస్తున్నాయన్నారు. రైల్వే, హిందుస్థాన్ కాపర్స్, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ, మహారాష్ట్ర ప్రభుత్వ టెండర్లలోనూ ఈ నిబంధన ఉందని భట్టి పేర్కొన్నారు. సైట్ విజిట్ ఎక్కడా లేదన్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దురుద్దేశంతో రాసిన ఓ కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని, అపోహలు పెరుగుతాయని వెంటనే టెండర్లు రద్దు చేశామని భట్టి తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లకు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లయ్ చేసే పరిస్థితి లేదని చెప్పారు. 2022లో నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానం మార్చారని వెల్లడించారు. సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 టెండర్లే జరిగాయని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌కు సంబంధించిన ఎవరికీ టెండర్లు రాలేదని అన్నారు. సృజన్‌రెడ్డితో సీఎంకు సంబంధాలున్నాయన్న వార్తల్లో నిజం లేదన్నారు. సృజన్‌రెడ్డి కంపెనీ శోధ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అని, ఎండీ దీప్తి రెడ్డి కందాల కూతురు అని, సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడని భట్టి వివరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు అసలు ఏం కావాలని, కేంద్రానికి ఎందుకు లేఖలు రాస్తున్నారని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్లపై విచారణ జరపాలని తనకు లేఖ రాయాలన్నారు. తాడిచర్ల నుంచి నైనీ వరకు అన్నింటిపై దర్యాప్తు చేద్దామని అన్నారు. సీఎం రేవంత్ రాగానే చర్చించి విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. తాను ఆస్తులు కూడబెట్టుకోవడానికి రాజకీయాల్లో రాలేదని, బొగ్గు బావుల్లో ఏ రాబందులను వాలనివ్వనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే.. 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని మంత్రి వివరించారు. తెలంగాణ కు ఆత్మ సింగరేణి అని అన్నారు. అలాంటి సింగరేణిపై కట్టుకథలు.. కొన్ని లేఖలు.. కొన్ని రివ్యూ లు వచ్చాయని మండిపడ్డారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగుల.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 20 వేల మంది నీ మానసికంగా దెబ్బతీసేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పెట్టుబడులు రాకుండా.. కట్టుకథల విషపు రాతలు.. తొలిపలుకు రాతలు.. తప్పుడు ప్రచారం.. రాష్ట్ర ప్రభుత్వం పై కావాలని కథనాలు రాస్తున్నారు. రోజుకో కథ వండి వారిస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా సింగరేణికి సంబంధించినఆస్తుల్ని కాపాడాల్సినటువంటి వ్యక్తిగా వీటన్నింటిని చూస్తూ ఉంటే ఏ రాబందులు ఏ గద్దలు ఏ దోపిడి దారుల ప్రయోజనాల కోసమో ఈ కథనాలన్నీ వస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి రాతలతో తెలంగాణకు సంబంధించినటువంటి అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ పైన నిందలు మోపే క్రమంలో ఈ రాష్ట్రానికి సింగరేణికి నష్టం చేస్తున్నారన్న సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు. సింగరేణి నిర్ణయం మంత్రుల దగ్గరికి రాదు.. అటానమస్ సంస్థ ఇది. మంత్రి మండలి దగ్గరకు కూడా రాదు.. ఇంగితం ఉన్న.. విజ్ఞానం ఉన్న వారు ఇలా రాయరు అని తెలిపారు. పారదర్శకంగా ఉండాలి అనుకోవడమే కాదు.. పారదర్శకంగా ఉండాలి అని వెంటనే టెండర్ రద్దు చేయాలి అని చెప్పానని అన్నారు. హరీష్ లేఖ రాయడం.. కిషన్ రెడ్డి విచారణ చేపట్టడం.. మంచిది అయ్యిందన్నారు. కిషన్ రెడ్డి చర్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం.. అడ్డగోలుగా ప్రచారం చేసే వాళ్ల బతుకు బయట పడాలని అనుకున్నానని అన్నారు.గత డాక్యుమెంట్ల ఆధారంగానే సింగరేణి టెండర్లు పిలిచింది.. నిజం ఇలా ఉంటే.. భట్టి విక్రమార్క చేసినట్టుగా కథనాన్ని వండి వార్చారని మండిపడ్డారు.

# సిఎం రేవంత్‌పై కెటిఆర్ అనుచిత భాష

## మతితప్పి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత

## మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతామన్న పొంగులేటి

**హైదరాబాద్,జనవరి24 (తెలంగాణ వీణ):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన కేటీఆర్ మాట్లాడుతున్న భాష సరిగా లేదని మతి లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి మీడియా సమవేశంలో విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు వ్యక్తిగతంగా తాను రిఫరెండంగా భావిస్తున్నానని అన్నారు. ఇప్పటికే రెండుసార్లు కేటీఆర్ రిఫరెండం అన్నారు. మళ్లీ ఇప్పుడు రిఫరెండం అంటున్నారు. ఇంతకు ముందు జరిగిందే ఈ ఎన్నికల్లో జరుగుతుంది. ఆనాడు సోయి లేకుండా ఇష్టం వచ్చినట్లు జిల్లాలను ఏర్పాటు చేసి ఇప్పుడు అగ్నిగుండం చేస్తామని మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో ప్రజామోదంతో జిల్లాలను పునర్ వ్యవస్థీకరిస్తామన్నారు. బట్టకాల్చి మీద వేయడమే ప్రతిపక్ష పార్టీ పని అన్నట్లుగా ప్రధాన ప్రతిపక్షం వ్యవహరిస్తోంది. మా రెండేళ్ల పాలనలో ఏ తప్పు జరిగిందని మాట్లాడుతున్నారు. వారి పాలనలో అక్రమాలు జరిగినట్లుగానే ఇప్పుడు కూడా అలాగే జరుగుతున్నాయని భ్రమపడుతున్నారు. ఇంకా అధికారంలో ఉన్నట్లుగా వారి వ్యవహార శైలిఉంది. అధికారంలోకి వస్తామని పగటికలలు కంటున్నారు. ఒక్కో అవినీతి బయటకు వస్తోందని అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా భూములు కబ్జా చేసిన వారిని, రిజిస్ట్రేషన్ చలానా సొమ్ము కాజేసిన వారిని వదిలేది లేదని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు భూములు కాజేశారు. సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. అనేక అవినీతి, అక్రమాలు జరిగినట్టు నివేదికలో స్పష్టమైందని మంత్రి అనినారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటి నుంచి 35 వేల లావాదేవీలు జరిగాయి. 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించాం. 9 జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు. ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా నిర్వహిస్తాం అని మంత్రి పొంగులేటి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# చైనాకు బలైపోతావ్ జాగ్రత్త !

ఇక దావోస్ వేదికగా జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాల్లో ఇరు దేశాల మధ్య ఎడం మరింత పెరిగింది. ట్రంప్ సారథ్యంలోని అమెరికా ప్రభుత్వ తీరును కెనడా ప్రధాని కార్నీ ఎండగట్టారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ నియమాలకు కాలం చెల్లినట్టు కనిపిస్తోందని అన్నారు. దీంతో, ట్రంప్ కూడా అంతేఘాటుగా స్పందించారు. ఇంతకాలం అమెరికా ఇచ్చే అనేక ఉచితాలను అనుభవించిన కెనడా కాస్తంత కృతజ్ఞతతో మసులుకోవాలని అన్నారు. కానీ వారిలో కృతజ్ఞత కనిపించట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తను ప్రతిపాదించిన గో÷–డలెన్ డోమ్‌తో కెనడాకు కూడా రక్షణ లభిస్తుందని అన్నారు. మిసైల్ దాడుల నుంచి రక్షణ కోసం అమెరికా ప్రభుత్వం గతేడాది తొలిసారిగా ఈ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఇజ్రాయెల్ ఏర్పాటు చేసుకున్న ఐరోన్ డోమ్ వ్యవస్థ స్ఫూర్తితో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. మొదట్లో దీన్ని ఐరన్ డోమ్ ఆఫ్ అమెరికాగా మీడియాలో పేర్కొన్నప్పటికీ ఆ తరువాత ప్రభుత్వం గో÷–డలెన్ డోమ్‌గా పేరు మార్చింది. ఇందుకు అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని కెనడా ప్రభుత్వం భరిస్తే ఆ దేశానికి రక్షణ కల్పిస్తామని తెలిపింది.

మొదటిపేజీ తరువాయి

# కాంగ్రెస్ బిఆర్ఎస్ ఇద్దరూ దోపిడీ దారులే

శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన.. మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. 2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే.. గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారని ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే.. బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నారని ప్రస్తావించారు. సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని ఆరోపించారు. సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దని బండి అన్నారు. సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో అవి తారుమారు చేసే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనని బండి సంజయ్ విమర్శించారు. ఆ సొమ్ముతోనే బీఆర్ఎస్‌ను ఇన్నాళ్లూ నడిపించారని ఆరోపించారు. 'రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంది. సింగరేణిని అప్పుల పాల్జేసింది. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు. అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం పరిపాటైంది. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలే. మా బాగోతం మీరు బయటపెడితే.. మీ బాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారు. మరో వారం రోజుల తర్వాత సింగరేణి బాగోతాన్ని దారి మళ్లించేందుకు మరో అంశాన్ని తెరపైకి తెస్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మేయర్, మున్సిపల్ ఛైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుంది' అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌ను సాక్షిగా పిలిచామని మంత్రులు చెబుతున్నారు. విచారణకు పిలిచామని సీపీ సజ్జనార్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్, కేసీఆర్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం క్లీన్ చిట్ ఇస్తోందా? కేటీఆర్, హరీశ్‌రావులతో సహా అందరినీ సాక్షిగా పిలిస్తే.. అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరు? ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటి? సిట్ విచారణను ప్రత్యక్షంగా, పరోక్షంగా మంత్రులు ప్రభావితం చేసినట్లే. ఇప్పటికైనా సిట్‌కు స్వేచ్ఛనివ్వాలి. ప్రభుత్వ ఒత్తిడికి లొంగితే సిట్ అధికారులకు ఉన్న క్రెడిబిలిటీ పోతుంది. ప్రజలను దోచుకున్న కేసులన్నీ కేసీఆర్ కుటుంబానికి లొట్టపీసు కేసుల్లాగే కనిపిస్తాయి. ఎన్ని అరాచకాలు, అవినీతి చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదనే ధీమా కేసీఆర్ కుటుంబంలో ఉందని విమర్శించారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో నన్ను విచారణకు పిలిచి నా ఫోన్ ట్యాప్ అయ్యిందని, మావోయిస్టు జాబితాలో నా పేరును చేర్చారని చెప్పారు. మరి అందుకు కారకులైన వారిపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు?. కాంగ్రెస్ స్కాంలు బయటపడుతున్నప్పుడల్లా ఫోన్ ట్యాపింగ్ కేసుతో డ్రామాలాడుతున్నారు. కేటీఆర్ పెద్ద నిజాయతీపరుడిలా మాట్లాడుతున్నారు. ఎన్ని కుటుంబాలను, ఎంత మంది జీవితాలను నాశనం చేశారో తెలియదా? నిజామ్ అరాచకాలను మరువలేదు.. నీ అరాచకాలను కూడా మర్చిపోలేం. కేటీఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్.. నా ఛాలెంజ్‌కు సిద్ధమా? దేవుడి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేసే దమ్ముందా? మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, వ్యాపారులతో పాటు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నంబర్లను చేర్చింది నిజం కాదా? ఆఖరికి కేసీఆర్ బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ఆ జాబితాలో చేర్చి ఫోన్ ట్యాపింగ్ చేయించలేదా? ఇంకా సిగ్గులేకుండా దేశ భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేశామని చెబుతారా? నేను సవాల్ విసిరితే లీగల్ నోటీసులంటూ డ్రామాలాడతారు. పోనీ ఆ లీగల్ నోటీసులకైనా కట్టుబడి ముందుకు సాగుతారా? అంటే.. మధ్యలోనే పారిపోతారు' అని కేంద్ర మంత్రి ఎద్దేవా చేశారు. 'రోహింగ్యాలు 2014కు ముందే పాతబస్తీలోకి అక్రమంగా ప్రవేశించారు. వారికి రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులే. బీఆర్ఎస్ పాలనలో నాటి హోంమంత్రి.. వారికి ఇళ్లు మంజూరు చేసి మద్దతిచ్చారు. రాష్ట్ర పాలకులే ఓటు బ్యాంకు కోసం రోహింగ్యాలకు వంతపాడుతుంటే.. శాంతిభద్రతలను కాపాడేదెవరని బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.

మొదటిపేజీ తరువాయి

# కోట్లతో 50

## భక్తుల కోసం స్నానఘట్టాల ఏర్పాటు

## మేడారం జాతరకు భారీగా తరలుతున్న జనం

మహా జాతరను తలపించేలా ప్రధాన కూడళ్లు, గద్దెలు, జంపన్నవాగు స్నాన ఘట్టాలు, తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలు, ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ స్థలాలు, విడిది చేస్తే అటవీ ప్రాంతాల్లో భక్తజనంతో రద్దీగా మారాయి. 3 లక్షల మందికి పైగా భక్తులు ప్రైవేటు, ఆర్టీసీ వాహనాల్లో తరలివచ్చారు. దీంతో రోడ్లపై వాహనాలు బారులు తీరాయి. సమ్మక్క, సారలమ్మలకు ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చిన భక్తులతో మేడారం పరిసరాలన్నీ జనసంద్రంగా మారాయి. వనదేవతలకు మొక్కుల్లో భాగంగా భక్తులు ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. అధికారులు ఏర్పాటు చేసిన క్యూలైన్ల ద్వారా ఎత్తు బంగారం(బెల్లం) నెత్తిన మోస్తూ కాలినడకన దేవస్థానంలోని తల్లుల గద్దెలకు చేరుకున్నారు. ఆదివాసీల ఆచార సంప్రదాయాలలో చీరె, సారె, పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, బెల్లం, ఒడిబియ్యం, యాట మొక్కులను చెల్లించుకుని తల్లీ సల్లంగా చూడు.. మహా జాతరకు వస్తాం అని వేడుకున్నారు.

మొదటిపేజీ తరువాయి

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బ్జడెట్ 2026–27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బ్జడెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు–2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్–2025, రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు–2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు. కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్–గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్) చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చేసిన ఈ మార్పుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించడంతో పాటు కొత్త చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం సాగిస్తోంది.

మొదటిపేజీ తరువాయి

# కేవలం సినీ గ్రామర్‌తో విజయం సాధించలేరు

## రాజకీయాల్లో రాణించడానికి సత్తా ఉండాలి

## అందరిని మించిన గ్లామర్ ప్రధాని మోడీది

## కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

**విశాఖపట్టణం,జనవరి24(తెలంగాణ వీణ):**

సినిమా గ్లామర్‌తో మాత్రమే రాజకీయాల్లో విజయం సాధించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక, దేశంలో సినీ స్టార్లను మించిన స్టార్ ప్రధాని నరేంద్ర మోడీ అని శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ తర్వాత సినిమా గ్లామర్‌ను మాత్రమే ఆధారంగా చేసుకుని రాజకీయాల్లో రాణించిన ఉదాహరణలు లేవని స్పష్టం చేశారు. అయితే, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను బలమైన ప్రజా నాయకుడిగా శ్రీనివాస్ వర్మ అభివర్ణించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యల కోసం పోరాడే నాయకత్వం ఆయనదని ప్రశంసించారు. కూటమిగా కలిసిపోటీ చేయడం వల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధ్యమైందని తెలిపారు. మోడీ నాయకత్వంలోనే బీజేపీ దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా బీజేపీ విజయాన్ని సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ పొత్తుల విషయంలో అగ్రనాయకత్వం చర్చించి తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మరోవైపు, విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తోందన్నారు. స్టీల్ ఎ÷–లాంట్‌పై ఉన్న ఆర్థిక భారం తగ్గించేందుకే అఎ÷ూఈ బలగాల ఉపసంహరణ జరిగిందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 4న ఉక్కు శాఖ కార్యదర్శి విశాఖ స్టీల్ ఎ÷–లాంట్‌ను సందర్శించనున్నారని, అక్కడి పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. స్టీల్ ఎ÷–లాంట్‌ను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ..

మొదటిపేజీ తరువాయి

# కుటుంబ సభ్యుల ఫోన్లనే ట్యాప్ చేయించిన ఘనుడు కెటిఆర్

కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం తప్పా బీఆర్ఎస్ నాయకులకు ఇంకో పని లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని చురకలంటించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు దోచుకుందని ఆరోపించారు. పదేండ్లలో బీఆర్ఎస్ రాష్టాన్ని అప్పుల పాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు పదువులు శాశ్వతం కాదు.. పనులు శ్వాశతమన్నారు. మేడారంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సమ్మక్క సారక్క తల్లులు చూసుకుంటారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికలకు బిఆర్ఎస్ ఇన్‌ఛార్జ్‌లు

## మున్సిపాలిటీల వారీగా సమన్వయ కర్తల నియామకం

**హైదరాబాద్,జనవరి24 (తెలంగాణ వీణ):**

పురపాలక ఎన్నికల కోసం బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలను నియమించింది. త్వరలో ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితాను ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ను ఒక సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం సమన్వయకర్తల ప్రధాన బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల పక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు నిరంతరం ఆయా మున్సిపాలిటీల్లో అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక పక్రియలో ఇన్‌ఛార్జిలు కీలక పాత్ర పోషిస్తారన్న ఆయన... స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలుపు గుర్రాలను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్ఠానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. పార్టీ రూపొందించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను పర్యవేక్షిస్తారని కేటీఆర్ తెలిపారు.

## ‘రథ సప్తమి‘ హిందువులకు, ముఖ్యంగా సూర్యోపాసకులకు

# అత్యంత పవిత్రమైన రోజు.

మాఘ మాసంలో శుక్ల పక్ష సప్తమి తిథినాడు ఈ పండుగను జరుపుకుంటారు. దీనినే ‘సూర్య జయంతి‘ లేదా ‘మాఘ సప్తమి‘ అని కూడా పిలుస్తారు.

ఈ సంవత్సరం (2026) రథ సప్తమి జనవరి 25, ఆదివారం నాడు వస్తోంది దీని విశేషాలు మరియు పాటించవలసిన ముఖ్యమైన విధులు ఇక్కడ ఉన్నాయి:

1. సూర్య జయంతి మరియు ఉత్తరాయణం

పురాణాల ప్రకారం, సూర్య భగవానుడు జన్మించిన రోజు ఇదే. సంక్రాంతితో ఉత్తరాయణం మొదలైనప్పటికీ, రథ సప్తమి రోజున సూర్యుడు తన రథాన్ని పూర్తిగా ఉత్తర దిశగా మళ్లిస్తాడని, ఇప్పటి నుండి ఎండల తీవ్రత పెరుగుతుందని చెబుతారు. ఏడు గుర్రాలు (ఏడు రంగులు/వారాలు) పూన్చిన బంగారు రథంపై సూర్యుడు ప్రయాణిస్తాడు కాబట్టి దీనికి ‘రథ సప్తమి‘ అని పేరు వచ్చింది.

2. జిల్లేడు ఆకుల స్నానం

రథ సప్తమి రోజున అందరూ చేసే ప్రధానమైన పని ‘జిల్లేడు ఆకులతో స్నానం‘.

లి తలకు మరియు భుజాలకు జిల్లేడు ఆకులు రేగు పండ్లు అక్షతలు పెట్టుకుని స్నానం చేస్తారు.

లి నమ్మకం: ఇలా చేయడం వల్ల ఏడు జన్మల పాపాలు (వాచిక, మానసిక, శారీరక తదితర) తొలగిపోతాయని, చర్మ వ్యాధులు నయమవుతాయని నమ్మకం.

లి శ్లోకం: స్నానం చేసేటప్పుడు ఈ శ్లోకం చదువుతారు:

“యదా జన్మ కృతం పాపం మయా జన్మసు జన్మసు ।
తన్మే రోగం చ శోకం చ మాకరీ హంతు సప్తమీ ॥“

3. చిక్కుడుకాయ రథం మరియు పాయసం

ఈ రోజున ఇంటి ముందు ముగ్గుతో రథం వేసి, ఆవు పిడకలతో పొయ్యి వెలిగించి, మట్టి పాత్రలో పాలు పోసి పొంగిస్తారు (క్షీరాన్నం). పాలు పొంగి కింద పడడాన్ని శుభసూచకంగా భావిస్తారు.

ముఖ్యంగా చిక్కుడు కాయలతో రథం ఆకారాన్ని చేసి పూజిస్తారు. చిక్కుడు ఆకులలోనే నైవేద్యాన్ని సూర్యునికి అర్పిస్తారు.

4. ఆరోగ్యం మరియు ప్రత్యక్ష దైవం

“ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్“ అని నానుడి. అంటే సూర్యుని వల్ల ఆరోగ్యం కలుగుతుంది. శాస్త్రీయంగా చూస్తే, ఈ సమయంలో సూర్య కిరణాల ద్వారా లభించే విటమిన్-డి (ఎఋఎఙఅ ఐ) శరీరానికి చాలా మంచిది. అందుకే ఈ రోజున సూర్య నమస్కారాలు చేయడం, ఆదిత్య హృదయం పఠించడం విశేషం.

క్లుప్తంగా చెప్పాలంటే:

ఈ పండుగ ఆరోగ్యానికి, తేజస్సుకి ప్రతీక. ముఖ్యంగా ఈ ఆదివారం నాడు రావడం మరింత విశేషం (ఆదివారం సూర్యునికి ఇష్టమైన వారం).

మీరు ఈ ఆదివారం రథ సప్తమి పూజ కోసం ఏదైనా ప్రత్యేక స్తోత్రం ఆదిత్య హృదయం లేదా సూర్యాష్టకం చదివితే చాలా మంచి ఫలితాలు వస్తాయి

ళి1:31 జూఎ, 24/01/2026ఠి +91 96660 75431: దక్షిణామూర్తి



జ్యోతిష్యాలయం

బ్రహ్మశ్రీ కొండోజు సాల్వాచార్యులు

జ్యోతిష్య వాస్తు పురోహిత పంచాంగ సిద్ధాంతి

9666075431

## నీ ఇంటి స్థలం కోసమే

# నా పోరాటం..

**టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి**

**ఇండ్ల జాగాల ఉద్యమం లో సంఘాలన్నీ కలిసి రావాలి**

**గణతంత్ర వేడుక దినోత్సవ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు**

**తెలంగాణ వీణ,ఖమ్మం (ప్రతినిధి) :**

జర్నలిస్టుల ఇంటి జాగా సాధించే వరకు తమ ఉద్యమం ఆగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సన్నాహ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని అన్నారు. అవసరమైతే ఉద్యమాన్ని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.జర్నలిస్టుల ఇంటి జాగాల విషయంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల కుటుంబాలకు భద్రత, గౌరవం కల్పించే వరకు టిడబ్ల్యూజేఎఫ్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అదనపు సభ్యుల నియామకం చేపట్టారు.అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, జనవరి 26 ఉదయం 7:45 గంటలకు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా కోశాధికారి శ్రీధర్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు






# నాలా విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**తెలంగాణవీణ - కూకట్ పల్లి....**




ఆల్విన్ కాలనీ డివిజన్, ధరణి నగర్ నాల విస్తరణ పనులలో భాగంగా, అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ నిర్మాణం పనులను ఎస్ ఎన్ డి పి, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ,ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, నాలాల విస్తరణ పనులు చేపట్టడంతో, వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ధరణి నగర్ కాలనీలో నాలా విస్తరణ పనులలో భాగంగా, అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఎన్నో ఏండ్ల సమస్య ఇప్పటికి తీరనుందని, నాలా విస్తరణ పనులకు అందరూ సహకరించాలని, ఒక్కప్పుడు వరదలు వస్తే కంటి మీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళనతో ఇబ్బందులకు గురయ్యేవారని, ప్రస్తుతం ఆ సమస్య లేకుండా, మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని,నాలల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం కలుగుతుందని, ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రధాన్యతలో విస్తరణ పనులు చేపట్టాలని ,నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని ,యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించిన పిఎసి చైర్మన్ గాంధీ.అదేవిధంగా ఇరిగేషన్ ,ఎస్ ఎన్ డి పి అధికారుల సమన్వయం లోపం కారణంగా చెరువుల సుందరీకరణ పనులు ఆగిపోయాయని , నాలల విస్తరణ పనులలో జాప్యం నెలకొందని, గతంలో శంకుస్థాపన చేసిన నాల విస్తరణ పనులు 8 మీటర్ల వరకు కట్టారని , ఇప్పుడు 20 మీటర్లు, 40 మీటర్లు పొడిగించాలాంటూ కాలయాపన చేస్తూ, పనులు పూర్తి చేయడం లేదని , గతంలో శంకుస్థాపన చేసి అసంపూర్తిగా మిగిలిపోయిన నాలల విస్తరణ పెండింగ్ పనులు పూర్తి చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, కాలయాపన చేయకుండా అసంపూర్తిగా మిగిలిపోయిన ధరణి నగర్ నాల విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించిన గాంధీ, ఈ కార్యక్రమంలో డి ఈ దీరజ్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాశినాథ్ యాదవ్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డే తెలంగాణ మూవీ,టీవీ,డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ జనరల్ బాడీ సమావేశనికి అందరికీ ఆహ్వానం:అధ్యక్షులు రాజశేఖర్.

**తెలంగాణ వీణ,హైదరాబాద్ :**

తెలంగాణా మూవి,టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ జనరల్ బాడీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని తెలంగాణా మూవి,టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు.శనివారం తెలంగాణా మూవి,టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం(సర్వసభ్య సమావేశం) ఈ రోజు మోతినగర్ కమ్యూనిటీ హాల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరుకు జరుగుతుందని ఆయన సూచించారు.ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డిలు హాజరవుతున్నట్లు సూచించారు.అందుకు యూనియన్ కార్యవర్గ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు తమ విధిగా విచ్చేసి యూనియన్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు.అంతేకాకుండా సమావేశంలో పలు అంశాలు చర్చిస్తామని అన్నారు.దీంతో సభ్యులందరు తప్పనిసరిగా యూనియన్ సభ్యులను ప్రతి ఒక్కరిని పేరుపేరునా ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందని అధ్యక్షులు రాజశేఖర్,జనరల్ సెక్రెటరీ నూకరాజులు సూచించారు.




## ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో అక్షర స్కూల్ విద్యార్థి ఘన విజయం

**తెలంగాణవీణ - కూకట్ పల్లి....**




అక్షర ఇంటర్నేషనల్ స్కూల్, కూకట్‌పల్లి లో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో ఘన విజయం సాధించడం గర్వంగా ఉందని అన్నారు అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాలుగవ తరగతి విద్యార్థి పర్ణిత్ రాయ్ లింగిశెట్టి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ (ఐఈఓ) 20252026 లో విశేష ప్రతిభ కనబరిచి విజయాన్ని సాధించాడని, సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ (ఎస్ఓఎఫ్) నిర్వహించే ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన పోటీలో, విద్యార్థుల ఇంగ్లీష్ భాషా నైపుణ్యం, తార్కిక ఆలోచన, విశ్లేషణాత్మక సామర్థ్యాలను పరీక్షిస్తుందని. పర్ణిత్ సాధించిన ఈ ఘనత విద్యార్థి కృషి, నిబద్ధత, అకడమిక్ బోధన , నిరంతర ప్రయత్నానికి నిదర్శనం అని,ఈ విజయానికి గాను అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు , సిబ్బంది పర్ణిత్‌కు అతని తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని. విద్యార్థులు ఇలాంటి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను మరింత మెరుగుపర్చుకునేలా ప్రోత్సహించడం, అకడమిక్స్‌తో పాటు సమగ్ర అభివృద్ధిని పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం అని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం తెలిపారు.



తెలంగాణవీణ
మీ గళానికి మా కలం
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9395599999

# గాజులరామారం చిత్తరమ్మ తల్లి జాతరలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు...

తెలంగాణవీణ,కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని ప్రఖ్యాత శ్రీ చిత్తరమ్మ దేవి జాతర మహోత్సవాలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. జాతరలో భాగంగా ఆలయంలో నిర్వహించిన గవ్వాంత పూజలు, మూలమంత్ర జపం, చండీ హోమం, పూర్ణహూతి మరియు బలిప్రధానం వంటి విశేష పూజా కార్యక్రమాల్లో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరులు, కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఆ చిత్తరమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ గౌడ్‌లను శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక డివిజన్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.





# నాచారంలో థీమ్ పార్కు ఏర్పాటుకు కసరత్తు..

### ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారుల జాయింట్ ఇన్‌స్పెక్షన్

### స్థలాన్ని పరిశీలించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

తెలంగాణవీణ, నాచారం:

నాచారం డివిజన్ ప్రజల వినోదం, ఆహ్లాదం కోసం హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సమీపంలోని బఫర్ జోన్ స్థలంలో థీమ్ పార్కును ఏర్పాటు చేసేందుకు చర్యలు ముమ్మరం చేశారు. నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ విజ్ఞప్తి మేరకు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో శనివారం సంబంధిత శాఖల అధికారులు జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు పక్కన, ఇందిరానగర్ వైపు లక్ష్మీ స్టార్చ్ కంపెనీ బౌండరీకి అనుకొని ఉన్న సుమారు రెండు ఎకరాల స్థలాన్ని అధికారులు పరిశీలించారు. గతంలో ఇండస్ట్రియల్ ఏరియా నుంచి వచ్చే వర్షపు నీరు, మురుగునీరు ఇక్కడ చేరి కుంటగా మారి ఇబ్బందికరంగా ఉండేదని కార్పొరేటర్ అధికారులకు వివరించారు. సుమారు రూ. 2.5 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించి ఈ సమస్యను ఇప్పటికే పరిష్కరించినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలం ఖాళీగా ఉండటంతో కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని, వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇక్కడ ఆధునిక వసతులతో కూడిన థీమ్ పార్క్ , హిందూ, ముస్లిం, క్రైస్తవ మతస్తుల కోసం స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అధికారుల హామీ స్థలాన్ని పరిశీలించిన నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానందం, టౌన్ ప్లానింగ్ సీపీ కృష్ణమోహన్ అధికారులు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఫెన్సింగ్ పనులు చేపట్టి, ఉన్నతాధికారుల అనుమతితో తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ, ఎఈ ఆంజనేయులు, డిఈ ఉమామహేశ్వరి, రెవెన్యూ ఇండస్ట్రియల్ ఎఈ భరత్ రెడ్డి, మేనేజర్ విజయ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఓయూ కబ్రిస్తాన్‌లో పారిశుద్ధ్య లోపాలపై డిప్యూటీ మేయర్ సీరియస్..

### - అధ్వానంగా మారిన స్మశాన వాటికపై కమిటీ సభ్యుల ఆవేదన

### -తక్షణమే పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించాలని అధికారులకు ఆదేశం-తెలంగాణవీణ, సికింద్రాబాద్ :

ఉస్మానియా యూనివర్సిటీ ముస్లిం కబ్రిస్తాన్‌లో నెలకొన్న పారిశుద్ధ్య మరియు నిర్వహణ లోపాలపై గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్రిస్తాన్ కమిటీ సభ్యుల విన్నపం మేరకు శనివారం ఆమె అక్కడ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు.కబ్రిస్తాన్ ప్రాంగణం అంతా పిచ్చి మొక్కలు, పెరిగిన చెట్ల కొమ్మలతో నిండిపోయిందని, దీనివల్ల సమాధుల వద్దకు వెళ్లడం కూడా కష్టంగా మారిందని కమిటీ సభ్యులు డిప్యూటీ మేయర్ దృష్టికి తెచ్చారు. రక్షణ కంచె లేకపోవడం, పేరుకుపోయిన చెత్త, డ్రెయినేజీ లీకేజీలు, తాగునీటి సౌకర్యం లేకపోవడం వంటి సమస్యలను ఆమె స్వయంగా పరిశీలించారు. కబ్రిస్తాన్ వంటి పవిత్రమైన ప్రదేశం ఇంత అపరిశుభ్రంగా ఉండటంపై డిప్యూటీ మేయర్ అసహనం వ్యక్తం చేశారు. ముస్లిం స్మశాన వాటికల నిర్వహణకు జిహెచ్ఎంసి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆమె స్పష్టం చేశారు. వెంటనే రంగంలోకి దిగి పిచ్చి మొక్కలను తొలగించి, చెట్ల కొమ్మలను కత్తిరించాలని అధికారులను ఆదేశించారు. సమగ్రంగా పారిశుద్ధ్య పనులు చేపట్టి, చెత్తను తరలించాలని సూచించారు. కబ్రిస్తాన్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటుతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ముస్లిం స్మశాన వాటిక అధ్యక్షులు జరురుద్దీన్, రషీద్, యాకూబ్ షరీఫ్, ఖాదిర్, కుదూస్ అక్బర్ భాష, అలీ ఖాలిద్, ఖాజా పాషా, యాకూబ్, ముజాయుద్దీన్ మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





### ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో మౌలిక వసతులపై

# డిప్యూటీ మేయర్ ఆకస్మిక తనిఖీ...

### పారిశుద్ధ్య లోపాలు, వీధి దీపాలపై ఏసీపీ, సీఐ వినతి

### సమస్యల పరిష్కారానికి అధికారులకు డిప్యూటీ మేయర్ ఆదేశం

తెలంగాణవీణ, సికింద్రాబాద్:

ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో నెలకొన్న పారిశుద్ధ్య లోపాలు, వీధి దీపాల అప్రయోజనకర స్థితి, రోడ్ల దుస్థితి వంటి మౌలిక వసతుల సమస్యలపై గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు.తనిఖీలో భాగంగా ఓయూ డివిజన్ ఏసీపీ జగన్ , ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు స్థానిక సమస్యలను డిప్యూటీ మేయర్‌కు వివరించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు సరైన పారిశుద్ధ్య వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, అలాగే రాత్రి వేళ వీధి దీపాలు వెలగకపోవడం వల్ల భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని వారు దృష్టికి తీసుకెళ్లారు. స్టేషన్ చుట్టుపక్కల రోడ్లు దెబ్బతినడం వల్ల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. అధికారులు వివరించిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ మేయర్.. వెంటనే జిహెచ్ఎంసి , ఉస్మానియా యూనివర్సిటీ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, పని చేయని వీధి దీపాలకు మరమ్మతులు చేయడంతో పాటు రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ప్రజలకు, పోలీసు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఆమె భరోసా ఇచ్చారు.






# విశ్వగురుగా భారత్.. ప్రధాని మోదీ లక్ష్యం అదే

## - కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

తెలంగాణవీణ, మేడ్చల్ జిల్లాప్రతినిధి:

భారతదేశాన్ని 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అసలు లక్ష్యమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హకీంపేటలోని నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ లో నిర్వహించిన 18వ 'రోజ్‌గార్ మేళా' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎంపికైన యువతకు ఆయన నియామక పత్రాలను అందజేశారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం సభను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియలో ఎక్కడా అవినీతికి తావులేదని స్పష్టం చేశారు. యువత కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని, ప్రతి ఏటా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తూ పారదర్శకంగా నియామకాలు చేపడుతోందని తెలిపారు.

**దేశ సేవకు అంకితం కావాలి..**

కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న వారు కేవలం జీతం కోసమే కాకుండా, దేశం మరియు సమాజ సేవ కోసం అంకితభావంతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. వికసిత భారత్ @2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే ప్రధాని సంకల్పంలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని కోరారు. కేవలం ఉద్యోగం సాధించడమే కాకుండా, ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నదే రోజ్‌గార్ మేళా ఉద్దేశమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో జరిగిన ఈ రోజ్‌గార్ మేళా ద్వారా మొత్తం 61 వేల మందికి నియామక పత్రాలు అందజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో అభ్యర్థులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్‌లోని సీఐఎస్ఎఫ్‌లో జరిగిన కార్యక్రమంలో మొత్తం 238 మంది అభ్యర్థులు తమ నియామక పత్రాలను అందుకున్నారు. కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ డి.పి. పరిహార్, డిప్యూటీ డైరెక్టర్ అనిల్ దాము, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మను చౌదరి కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.







తెలంగాణవీణ
8328209811

# స్కూల్ విద్యార్థులచే "ఫ్లాష్ మాబ్" ప్రదర్శన.

## - ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

## పాల్గొన్న లిటిల్ స్టార్ మరియు చావర స్కూల్ విద్యార్థులు.

**తెలంగాణ వీణ న్యూస్ ఆదిలాబాద్ :**

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "అరైవ్ అలైవ్" అనే కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతన పద్ధతులతో ప్రజలలో నేరుగా స్కూలు విద్యార్థులచే "ఫ్లాష్ మాబ్" అనే కార్యక్రమం ద్వారా చైతన్య పరచడం జరుగుతుందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. శనివారం రోజు జిల్లా వ్యాప్తంగా పలు మండల కేంద్రాలలో స్థానిక కలెక్టర్ చౌరస్తా మరియు వినాయక చౌక్ నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థులైన చావర స్కూల్ అకాడమీ మరియు లిటిల్ స్టార్ స్కూల్ విద్యార్థుల చే అద్భుతమైన "ఫ్లాష్ మాబ్" ప్రదర్శన ద్వారా ప్రజలకు నేరుగా అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ డ్రైవింగ్ పై, హెల్మెట్ యొక్క ఆవశ్యకతపై, రోడ్డుపై పశువుల సంచరిస్తున్న సందర్భంలో జరుగుతున్న ప్రమాదాలపై, సిగ్నల్స్ మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహనతో కూడిన నృత్య ప్రదర్శన ద్వారా ప్రజలకు వాహనదారులకు నేరుగా చైతన్య పరచడం జరిగింది. ముఖ్యంగా యువత రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ లాంటివి చేయకుండా ఉండాలని విద్యార్థులచే అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జాతీయ రహదారులపై ప్రయాణించేటప్పుడు స్పీడ్ లిమిట్ ఉన్న ప్రదేశాలలో వేగ నియంత్రణ చేయాలని అదేవిధంగా సూచిక బోర్డులో ఉన్న ప్రదేశాలలో తప్పనిసరిగా అప్రమత్తతతో ఉంటూ వాహనాలను నడపాలని సూచించారు. ప్రజలకు నేరుగా జిల్లాలో మొట్టమొదటిసారిగా చిన్నారులచే ప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమం చేపట్టడం మొదటిదని తెలిపారు. మొదటి అవగాహన కార్యక్రమం "ఫ్లాష్ మాబ్" కార్యక్రమం కాగా ప్రజలు ఆసక్తిగా వీక్షించి, చిన్నారుల ప్రదర్శనకు తమ అభినందనలు తెలియజేస్తూ, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తామని ప్లకార్డులతో తమ అంగీకారాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కర్రె స్వామి, ప్రేమ్ కుమార్, ప్రణయ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐలు దేవేందర్, మహేందర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఔట్ సోర్సింగ్ జేఏసీ 2026, క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**తెలంగాణ వీణ న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా ఔట్ సోర్సింగ్ జేఏసీ 2026, క్యాలెండర్ ను శనివారం శాంతినగర్ లోని తన నివాసంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఈ సంవత్సరం అంతా మంచి జరగాలని, వారికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రామగిరి సంతోష్, ఆదిలాబాద్ జిల్లా జేఏసీ అధ్యక్షులు బండ శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి అగ్గిమల్ల స్వామి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు పుల్లూరి రవి, దయానంద్ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల నరేష్, తోట రాజు, సంతోష్, మహేందర్, శైలేందర్ గౌడ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# దళితులను వేధింపులకు గురి చేయవద్దు

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**తెలంగాణ వీణ న్యూస్ నిర్మల్ బ్యూరో, జనవరి 24.**

సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం సాయంత్రం పర్యటించారు. గ్రామంలోని దళితులకు చెందిన భూములను వారి ఇష్టానికి విరుద్ధంగా, బలవంతంగా తీసుకుంటున్నారన్న ఫిర్యాదులపై ఆయన గ్రామాన్ని సందర్శించి, భూ యజమానులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ యజమానుల సమ్మతి లేకుండా వారి భూములను స్వాధీనం చేసుకునే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించే అధికారం ఎవరికీ లేదని, దళితుల హక్కులకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం సహించదని అన్నారు. దళిత రైతులు స్వచ్ఛందంగా ఇచ్చినంత భూమిని మాత్రమే తీసుకోవాలని, వారి ఇష్టానికి విరుద్ధంగా బలవంతంగా భూములు స్వాధీనం చేసుకుంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో చట్టాన్ని చేతిలోకి తీసుకుని అనధికారికంగా దళితులను వేధింపులకు గురి చేయవద్దని సూచించారు. గ్రామంలో శాంతి భద్రతలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, అందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. గ్రామంలో సివిల్ రైట్స్ కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామస్తులకు చట్టాలు, హక్కులపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. దళితులను వేధింపులకు గురి చేయవద్దని, అలాంటి ఘటనలు చోటుచేసుకుంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయికిరణ్, ఆర్డీవో రత్న కళ్యాణి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి దయానంద్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ శంకర్, తహసిల్దార్ మల్లేష్, అధికారులు పాల్గొన్నారు.



# మేడారం జాతరకు తరలుతున్న జనం

## తెలంగాణలో అతి ముఖ్యమన జాతర

**ములుగు, జనవరి24(తెలంగాణ వీణ):**

ములుగు జిల్లా మేడారం జాతరకు ప్రజలు తరలి వెళుతున్నారు. గద్దెలను దర్శించుకుని, అమ్మవారికి బంగారం సమర్పించుకోవడం ఆనవాయితీ. గిరిజన జాతర అయినప్పటికీ కులమతాలకు అతీతంగా అంతా ఇక్కడి రావడం ఆనవాయితీ. తెలంగాణ జతారలో కొన్ని మాత్రమే ప్రముఖంగా కనిపిస్తాయి. సమ్మక్క సారక్క జాతర అనేది ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన మేడారంలో జరిగే ఒక గిరిజన జాతర. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. వివిధ రాష్ట్రాల నుంచి పది కోట్ల మందికి పైగా హాజరవుతారని అంచనా. ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర ఈనెల 28–31 తేదీల మధ్య జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్భాంధవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారతదేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క-సారక్క . ఈ జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ తండోపతండాలుగా తరలి వస్తారు. కోడి పందేలు, జూదం, పేకాట, అశ్లీల నత్యాలు హోరెత్తించే పందెం రాయుళ్లకు, బెట్టింగ్ బంగారాజులకు, అల్లా కల్చర్ కు భిన్నంగా తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటి చెప్పే విధంగా జాతరలు జరుగుతున్నాయి. బోనాలు కావచ్చు, బతుకమ్మ కావచ్చు ఇదే ఓవలోకి వస్తాయి.

# తెలంగాణ జాగృతి సింహ గర్జన

## స్థానిక ఎన్నికల బరిలో దిగేలా మాస్టర్ ప్లాన్

## ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తు పై పోటీ

**హైదరాబాద్, జనవరి24(తెలంగాణ వీణ):**

రాజకీయంగా బలపడడానికి అసవరమైన రీతిలో జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇందుకు అవసరమైన విధంగా పునాదులు వేయాలని చూస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక ఎన్నికల్లో నిలబడాలన్న దిశగా వ్యూహం వేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి నేతలు స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దిగనున్నారు. మున్సిపాలిటీలతోపాటు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లోనూ సింహం గుర్తుతో పోటీ చేయాలని తెలంగాణ జాగృతి నాయకత్వం నిర్ణయించింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో సంప్రదింపులు పూర్తి చేసిన తెలంగాణ జాగృతి నాయకత్వం.. ఆ పార్టీకి చెందిన సింహం గుర్తుతో ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించింది. ఇటీవల జరిగిన చర్చల్లో ఈ అంశంపై ఏఐఎఫ్‌బీ పార్టీ, తెలంగాణ జాగృతి మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇప్పటికే రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ పక్రియలో వేగం పెంచారు. అయితే, పార్టీ రిజిస్ట్రేషన్ పూర్తి కావడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని అంచనా. ఈలోపు రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలతోపాటు జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లోనూ ఏఐఎఫ్‌బీ సింహం గుర్తుతో బరిలోకి దిగాలని జాగృతి నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ జాగృతి నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆమె వల్ల ప్రధానంగా నష్టపోయేది బిఆర్ఎస్ పార్టీయే. ఇది కాంగ్రెస్‌కు లాభించగలదు. అలాగే బిజెపికి కొంత దెబ్బతినగలదని అంటున్నారు.

# ట్యాపింగ్ విషయాన్ని కేటీఆర్ అంగీకరించారు: జూపల్లి

**హైదరాబాద్, జనవరి24(తెలంగాణ వీణ):**



ఫోన్ ట్యాపింగ్ అనేది ఎన్నో ఏళ్లుగా ఉందని.. కానీ, కేసీఆర్ హయాంలో మాత్రమే ఇది వివాదాస్పదమైందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. దేశ భద్రత కోసం చేయాల్సిన ట్యాపింగ్ రాజకీయ స్వలాభం కోసం చేసిన ఘనులు కెసిఆర్ అన్నారు. అందుకే దీనిపై విచారణ జరపాల్సి వచ్చిందన్నారు. మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. నేతలు, వ్యాపారులు మాట్లాడుకున్నది కూడా దుర్మార్గంగా విన్నారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ఫోన్లలో మాట్లాడేందుకు బీఆర్ఎస్ నేతలే భయపడేవారని మంత్రి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తే.. చేసి ఉండొచ్చని స్వయంగా కేటీఆర్ అంగీకరించారు. ఈ కేసులో ఆయన్ను కేవలం సాక్షిగానే విచారణకు పిలిచారు. రాజకీయ కక్ష సాధించాలనుకుంటే.. ఇప్పటికే కేసీఆర్, కేటీఆర్ అరెస్టు అయ్యేవాళ్ళని మంత్రి జూపల్లి అన్నారు.

# సొంత కుటుంబ సభ్యుల ఫోన్లూ ట్యాప్

## తండ్రి కెసిఆర్ ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనుడు

## కెటిఆర్‌పై విరుచుకు పడ్డ మంత్రి వివేక్

**మంచిర్యాల, జనవరి24(తెలంగాణ వీణ):**

సొంత చెల్లె కవిత, బావ హరీశ్ రావు, తండ్రి కేసీఆర్ ఫోన్లను కూడా కేటీఆర్ ట్యాపింగ్ చేయించారని మంత్రి వివేక్ ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఫోన్ ట్యాపింగ్ చేశారని మండిపడ్డారు. చెన్నూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. సుమారు కోటి 25 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ఆయన.. కేటీఆర్, కేసీఆర్ రిటైర్డ్ పోలీస్ అధికారులతో ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఫైర్ అయ్యారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ కుంభకోణాల్లో కోట్ల రూపాయల దండుకొని పేద ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎనికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. చెన్నూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు వివేక్. సుమారు 500 కోట్ల నిధులతో మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ పనులు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కోల్ బ్లాక్ టెండర్ లలో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. వారు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవన్నారు. టెండర్ పక్రియ చాలా పారదర్శకంగా జరుగుతుందన్నారు. కావాలనే కేటీఆర్, హరీశ్ రావులు ప్రభుత్వం పైన బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి వివేక్ మండిపడ్డారు. కొత్త మైన్స్ వస్తేనే సింగరేణికి మనుగడ ఉంటుంది.. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. త్వరలో రామకృష్ణ పూర్ లో కొత్త మైన్ రాబోతుందని ఆ ప్రాంతానికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

# నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

## రంగంలోకి దిగిన ఇద్దరు

## కేంద్ర బృందం సభ్యులు

**హైదరాబాద్, జనవరి24(తెలంగాణ వీణ):**

నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వివాదంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యుల సాంకేతిక కమిటీ సింగరేణి భవనానికి చేరుకుని విచారణను ప్రారంభించింది. సీఎస్ఆర్ నిధుల వినియోగం, టెండర్ నిబంధనలు వంటి అంశాలపై కేంద్ర బృందం ఆరా తీస్తోంది. సింగరేణి సీఎండీ కృష్ణ భాస్కర్ వద్ద ఈ బృందం వివరాలు సేకరిస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటలపాటు విచారణ జరిపింది. నేడు మరోసారి విచారణ చేపట్టిన బృందం వచ్చే సోమవారం తన నివేదికను కేంద్రానికి సమర్పించనుంది. కాగా.. నైనీ బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్‌లో సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన సరికాదని, అక్రమాలకు దారి తీస్తుందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో టెండర్లను రద్దు చేయాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవినీతి ఆరోపణలపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. సమగ్ర విచారణకు సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందంతో కమిటీ ఏర్పాటైంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం సింగరేణిలో పర్యటించి.. నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి, ఆ నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

# నుమాయిష్‌కు రాకండి

## అగ్నిప్రమాదంతో సజ్జన్నార్ సూచన

**హైదరాబాద్, జనవరి24 (తెలంగాణ వీణ):**

నాంపల్లిలోని ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్నిప్రమాదం కారణంగా నుమాయిష్ ను ఒకరోజు నాంపల్లి నుమాయిష్‌ను సందర్శకులు వాయిదా వేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. అగ్నిప్రమాదం కారణంగా ఘటనా ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించిందని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సందర్శకులు తమ ఎగ్జిబిషన్ పర్యటనను ఆదివారానికి వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాంపల్లిలో బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనంలో ఇద్దరు చిన్నారులతో సహా ఆరుగురు చిక్కుకున్నట్లు సమాచారం . ఫైరిరజన్లు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గ్రౌండ్ ఫలోర్ నుంచి దట్టమైన పొగలు రావడంతో వారు బయటకు రాలేక పై అంతస్తుల్లోనే ఉండిపోయారు. జేసీబీలు, భారీ క్రేన్ల సహాయంతో భవనం పైభాగంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో హైదరాబాదీలు

## మయన్మార్-థాయి సరిహద్దుల్లో ముగ్గురు వ్యక్తులు

## వ్యవహారాన్ని విదేశాంగ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన అసద్

**హైదరాబాద్, జనవరి24(తెలంగాణ వీణ):**

విదేశాల్లో మంచి ఉద్యోగం ఇప్పిస్తామన్న సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి, హైదరాబాద్ కు చెందిన ముగ్గురు యువకులు థాయ్‌ల్యాండ్-మయన్మార్ సరిహద్దులో చిక్కుకుపోయారు. యువకుల్లో ఒకరు ఉస్మాన్‌నగర్‌కు చెందిన వారు కాగా మరో ఇద్దరు మౌలాలీ, బంజారాహిల్స్‌లకు చెందిన వారు. బాధిత కుటుంబీకుల కథనం ప్రకారం.. ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహించి, ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని నమ్మించిన సైబర్ ముఠా.. వీరిని 15 రోజుల క్రితం థాయ్‌లాండ్‌కు రప్పించుకుంది. అక్కడకు వెళ్లిన తర్వాత ఉద్యోగం ఇవ్వకుండా, మయన్మార్ సరిహద్దుల్లోని నిర్బంధ శిబిరాల్లో ఉంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇదే విషయాన్ని బాధితులు తమ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. బాధితుల్లో ఓ యువకుని తల్లి రెండు రోజుల క్రితం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి తన కుమారుడిని రక్షించాలని వేడుకుంది. దీనిపై స్పందించిన ఎంపీ.. విషయాన్ని విదేశాంగ మంత్రి జయశంకర్ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌తో పాటు దక్షిణ భారత దేశం నుంచి మొత్తం 16 మంది ఇలాగే సైబర్ మోసగాళ్లు చేతిలో మోసపోయి అక్కడే చిక్కుకున్నారని, వారందరనీ సురక్షితంగా భారత్‌కు రప్పించాలని కోరారు.

తెలంగాణవీణ
మీ గళానికి మా కలం
ఆదివారం 25 జనవరి 2026 www.epaper.telanganaveena.in

# చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి

## ఆ దిగా ప్రభుత్వం అడుగులు

## స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**చిత్తూరు,జనవరి24(తెలంగాణ వీణ):**



ఏడాది క్రితం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ప్రారంభించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిని ప్రజలు ఆచరించేలా ఉద్యమంగా తీసుకుని వెళుతున్నామని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో ఆయన పర్యటించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని.. మన జీవన విధానం కావాలని పిలుపునిచ్చారు. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలన్నారు. చెడు ఆలోచనలతో నేరస్థులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశాం. స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. మార్చిలోపు కోటి 12 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తాం. చెత్త నుంచి కరెంట్ తయారు చేసే ప్రాజెక్టులు విశాఖ, గుంటూరులో వచ్చాయి. కర్నూలు, రాజమహేంద్రవరం, కడప, నెల్లూరులో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. వారానికి ఒకసారి స్వచ్ఛ రథాలు వచ్చేలా చేస్తున్నాం. చెత్త తీసుకుని తిరిగి నిత్యావసర వస్తులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 2018లోనే రాష్ట్రాన్ని ఓడిఎఫ్‌గా తయారు చేశాం. ఇప్పుడు ఓడిఎఫ్ ప్లస్ దిశగా వెళ్తున్నామని చంద్రబాబు అన్నారు.

# అమరావతి మాస్టర్ ప్లాన్.. టెండర్ నోటిఫికేషన్ జారీ

**అమరావతి,జనవరి24(తెలంగాణ వీణ):**

అమరావతి రాజధానికి అంతర్జాతీయ విమానాశ్రయం, వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ సిటీ కోసం రెండో విడత భూసమీకరణ ప్రారంభమైన దృష్ట్యా సమీకృత మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సీఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. ఇందుకోసం అనుభవం కలిగిన కన్సల్టెంట్ నియామకానికి అంతర్జాతీయంగా టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. టెండర్ షెడ్యూల్ డౌన్‌లోడింగ్ ప్రక్రియ ప్రారంభించి.. ఫిబ్రవరి 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు గడువుగా నిర్ణయించింది. ఈ నెల 28న సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రీ-ప్రపోజల్ భేటీ నిర్వహించనుంది.

# మెడికల్ సూపర్ స్పెషాలిటీలో జిల్లా వాసికి 16వ ర్యాంక్

**అన్నమయ్య,జనవరి24(తెలంగాణ వీణ):**

అన్నమయ్య జిల్లా కుర్రాడికి మెడికల్ నీట్ సూపర్ స్పెషాలిటీ లో 16వ జాతీయ ర్యాంకు వచ్చింది. అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం చిన్నకమ్మ పల్లెకు చెందిన ఎం.వి.సాయి చరణ్ మెడికల్ నీట్ సూపర్ స్పెషాలిటీ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ అర్హత పరీక్షలో 16 వ ర్యాంకును సాధించినట్లు తెలిపారు. గతంలో ఇతను పోస్ట్ గ్రాడ్యుయేషన్ నీట్ లో జాతీయ స్థాయిలో 251 వ ర్యాంకును సాధించి ఢిల్లీలో రామ్ మనోహర లోహిమ వైద్యశాలలో జనరల్ సర్జరీ వద్ద పీజీని పూర్తి చేసినట్టు తెలిపారు. సాయి చరణ్ తల్లి లీలావతి గృహిణిగాను, తండ్రి వెంకటేశ్వరరావు కె.వి పల్లి మండలం జి÷-లలెల మందలో ఉన్న వైద్యశాలలో బహుళార్ధ సాధక ఆరోగ్య విస్తరణ అధికారిగా ఉన్నారు. ఈ సందర్భంగా యం.వి.సాయి చరణ్ తల్లిదండ్రులు మాట్లాడుతూ ? గ్యాస్ట్రో ఎంట్రాలజీ కోర్సు పూర్తి చేసి, పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నదే తమ ఆశయంగా పెట్టుకున్నామని తమ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ర్యాంకు సాధించిన ఎం.వి.సాయిచరణ్ ను స్నేహితులు, బంధువులు, అన్నదమ్ములు అభినందించారు.

# అన్నవరం ప్రసాదం బుట్టలో ఎలుకలు

## బాధ్యులైన ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటు

**కాకినాడ,జనవరి24 (తెలంగాణ వీణ):**

అన్నవరం ప్రసాదం బుట్టలో ఎలుకల వ్యవహారంపై వచ్చిన ఆరోపణలపై స్పందించిన ఉన్నతాధికారులు ఈ వ్యవహారానికి సంబంధించి ఇద్దరు దేవస్థానం ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ప్రసాదం బుట్టలపై ఎలుకలు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు త్రిమూర్తులు, రాజు అనే ఇద్దరినీ విధుల నుంచి తొలగించారు. అంతేకాకుండా ప్రసాదం కౌంటర్లోకి ఎలుకలు చొరబడకుండా ఉండేందుకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు అధికారులు. కౌంటర్‌పై నుంచీ ఎలుకలు ప్రవేశించకుండా సీలింగ్ కూడా నిర్మించాలని నిర్ణయించారు. అన్నవరం దేవస్థానంలో భక్తులకు విక్రయించే ప్రసాదాల విషయమై ఇటీవల తీవ్ర కలకలం రేపింది. ప్రసాదాలు విక్రయించే బుట్టల్లో యథేచ్ఛగా ఎలుకలు తిరుగుతున్నా.. ఆలయ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోని పరిస్థితి ఉందని భక్తులు ఆరోపించారు.. ఇటీవల కొందరు భక్తులు అన్నవరం హైవేపై ప్రసాదాలు కొనుగోలు చేస్తూ.. ఈ విషయమై ప్రశ్నించగా సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రతిస్పందించారు. ఈ వ్యవహారంపై అధికారులు నష్ట నివారణ చర్యలు చేపట్టారు.

# మావోయిస్టులకు ఆశ్రయం

## సోదాలు చేపట్టిన పోలీసులు

**నాగర్‌కర్నూల్,జనవరి24 (తెలంగాణ వీణ):**

అమ్రాబాద్ ప్రాంతంలో శనివారం పోలీసులు విస్తృత దాడులు నిర్వహించారు. మావోయిస్టు సభ్యులకు ఆశ్రయం ఇచ్చినట్టు ఆరోపణల నేపథ్యంలో ప్రజా సంఘాల నాయకుల ఇళ్లలో పోలీసులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో అడ్ల అంబయ్య, జక్క బాలయ్య నివాసాల్లో తనిఖీలు చేశారు. ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆధ్వర్యంలో మావోయిస్టులకు షెల్టర్ ఇచ్చినట్టు పోలీసులకు నిఘా సమాచారం అందిన నేపథ్యంలో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో సల్మాన్, ఆయన భార్య సుకుమ సహా మొత్తం ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారణ కోసం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు ఇంకా అధికారిక వివరాలు వెల్లడించాల్సి ఉంది. కాగా, ఈ సోదాల సమయంలో పోలీసులు కొన్ని డాక్యుమెంట్లు, మొబైల్ ఫోన్లు, సామాజిక సంఘాల సంబంధిత మెటీరియల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న వారిని విచారిస్తున్నారు. మావోయిస్టు కనెక్షన్లు, ఆర్థిక సహాయం, లాజిస్టిక్స్ సపోర్ట్ వంటి అంశాలపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అమ్రాబాద్ ప్రాంతం తెలంగాణలో మావోయిస్టు ప్రభావం ఉన్న ఏరియాల్లో ఒకటిగా పోలీసులు భావిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇక్కడ పోలీసులు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అప్రమత్తంగా ఉన్నాయి. ఈ దాడులు మావోయిస్టు నెట్‌వర్క్‌ను బలహీనపరచడానికి, సపోర్టర్లను గుర్తించడంలో భాగమేనని పోలీస్ అధికారులు అంటున్నారు. ఇవి సమీప భవిష్యత్ లోనూ కొనసాగుతాయని పోలీసులు చెబుతున్నారు. అయితే, ప్రజా సంఘాల నేతల్ని అదుపులోకి తీసుకున్నా.. వారి బంధువులు, సహచరులు ఇది రాజకీయ హింస, ప్రజా ఉద్యమాలపై దాడి అని ఆరోపిస్తున్నారు.

# విశాఖ ఉక్కుపై కేంద్రం ప్రత్యేక దృష్టి

## ప్రత్యేక ప్యాకేజీ ద్వారా ఆదుకున్న కేంద్రం-రోజ్‌గార్ మేళాలో మంత్రి శ్రీనివాస వర్మ

**విశాఖపట్నం,జనవరి24 (తెలంగాణ వీణ):**

విశాఖపట్నం ఉక్కుపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కేంద్రం పాలసీకి విరుద్ధంగా రాష్ట్ర ప్రజలు సెంటిమెంట్, రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ఒడుదుడుకులు లేకుండా నడుస్తోందనే నమ్మకం తమకు ఉందని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్లాంట్‌పై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు స్టీల్ ప్లాంట్‌లో ఉన్న సీఐఎస్ఎఫ్ సిబ్బందిని తగ్గించామని ఆయన అన్నారు.సాగర్ మాల కన్వెన్షన్స్‌లో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు సీఐఎస్ఎఫ్ ఐజీ శర్వాణన్, సీఐఎస్ఎఫ్ డీఐజీ డా.రాఘవేంద్ర కుమార్, పోర్టు సెక్రెటరీ రమణమూర్తి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం విభాగాల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వర్మ ప్రసంగిస్తూ.. రాబోయే మూడు నెలల్లో కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు జరగబోతున్నాయని ప్రస్తావించారు. పొత్తులపై అధినాయకత్వానిదే తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. ఫిబ్రవరి 4న ఉక్కుకార్యదర్శి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వస్తున్నారని శ్రీనివాస వర్మ తెలిపారు. తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడుతుందనే నమ్మకం తమకుందని శ్రీనివాస వర్మ ధీమా వ్యక్తం చేశారు . మూడు రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వం విజయం సాధిస్తుందని కాంక్షిస్తున్నట్టు చెప్పారు. ఎన్టీఆర్ తర్వాత రాజకీయాల్లో సినీ గ్లామర్ వర్కౌట్ కావడం లేదన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలమైన నాయకుడని.. ఏపీలో కలిసి పోటీ చేయడం వలన తమ కూటమి విజయం సాధించిందని తెలిపారు. దేశంలో ప్రధాని మోదీ పాలనపై విశ్వాసం ఉందని.. మోదీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. సినీ గ్లామర్‌కు మించిన స్టార్ ప్రధాని నరేంద్రమోదీ అని అభివర్ణించారు. భారత ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టాక.. ఉద్యోగాల భర్తీకి మిషన్ మోడ్‌లో ముందుకు వెళ్తున్నారని వెల్లడించారు. ఇప్పటివరకు 17 రోజ్‌గార్ మేళాలు నిర్వహించినట్లు శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు.

# నగరిలో సిఎం చంద్రబాబు పర్యటన

## 5వేల ఎకరాల్లో ఎకనమిక్ క్లస్టర్ ఏర్పాటుకు హామీ

## కృష్ణాజలాలను తరలించాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ వినతి

**చిత్తూరు,జనవరి24 (తెలంగాణ వీణ):**

నగరి నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు విస్తృత పర్యటన చేపట్టారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నగరి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. పారిశుధ్య కార్మికులకు శానిటరీ పరికరాలను అందజేసి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన కార్మికులను అభినందించారు. ఆ తర్వాత స్టాల్స్‌ను సందర్శించిన సీఎం.. ప్రకృతి వ్యవసాయం విషయంలో అధికారులను ప్రశ్నించారు. వారి సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరికి 5000 ఎకరాలతో ఎకనమిక్ క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సోమశిల నుంచి స్వర్ణముఖి ప్రాజెక్టు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ మాట్లాడుతూ.. తమ నియోజకవర్గానికి కృష్ణమ్మ నది నీటిని తీసుకురావాలని కోరారు. తాగునీటిలో రంగు కలుస్తున్న సమస్య ఉందని, దానికి త్వరితగతిన పరిష్కారం చూపాలని సీఎంను కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని.. అది మన జీవన విధానంగా మారాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం నగరిలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాసేవలో పాల్గొని సమస్యలను పరిష్కరించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో స్వచ్ఛాంధ్రను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వదిలివెళ్లిన లెగసీ వేస్ట్‌ను ఏడాదిన్నరలో పూర్తిగా తొలగించామని చంద్రబాబు తెలిపారు.

పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నామని, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖపట్నం, గుంటూరులో ఇప్పటికే ప్లాంట్లు పనిచేస్తున్నా యన్నారు. రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులోనూ నూతన ఎ÷-లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాలు తయారుచేసిన కంపోస్ట్‌ను రైతులకు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.

చెడు ఆలోచనలతో నేరస్తులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశామని, స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందని సీఎం అన్నారు. రానున్న ఐదేళ్లలోనే ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండేలా స్వచ్ఛాంధ్రను తీర్చిదిద్దుతామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఏడాది నుంచి ఉద్యమంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రను నడిపిస్తున్నామని చెప్పారు. మార్చి నాటికి 1.12 కోట్ల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. 2018లో ఆంధ్రప్రదేశ్‌ను ఓడీఎఫ్ గా నిలబెట్టామని, ఇప్పుడు ఓడీఎఫ్ ప్లస్ దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.




# భూముల సర్వేపై విమర్శించి చేస్తున్నదేమిటి?

## కూటమి సర్కార్‌పై రోజా మండిపాటు

**నగరి,జనవరి24 (తెలంగాణ వీణ):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ మహిళా నేత ఆర్‌కే రోజా మరోసారి ధ్వజమెత్తారు. భూముల రీసర్వే అంశానికి సంబంధించి ఇప్పుడు చంద్రబాబు చేస్తున్నదేమిటో అంటూ నిలదీశారు. తమ ప్రభుత్వ హయాంలో జరిగిన సర్వేనే ఇప్పుడు మీరు చేయడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు తమపై విషం చిమ్మి.. ఇప్పుడు మీరు అదే చేస్తున్నారు కదా చంద్రబాబు అంటూ ఎద్దేవా చేశారు. శనివారం నగరి వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి మాట్లాడిన ఆర్‌కే రోజా.. చంద్రబాబు పాలనంతా ఎగనామాలు, కోతలే అంటూ విమర్శించారు.'పాస్‌బుక్‌లపై మీ ఫోటోలు ఎందుకు వేసుకుంటున్నారు. మీ పాలనంతా ఎగనామాలు.. కోతలుగానే ఉంది. 51 లక్షల మంది మహిళలకు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఎగనామం పెట్టారు. చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. సిగ్గులేకుండా సూపర్-సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకోవడం నిజంగా సిగ్గుచేటని మండిపడ్డారు.

# విశాఖ ఎంపి భరత్ భూ దోపిడీ

## ప్రభుత్వం వెంటనే భూములు స్వాధీనం చేసుకోవాలి

## విశాఖ జిల్లా సీపీఎం కార్యదర్శి జగ్గు నాయుడు

**విశాఖపట్నం,జనవరి24 (తెలంగాణ వీణ):**

విశాఖ ఎంపీ భరత్ భూ దోపిడీపై విశాఖ జిల్లా సీపీఎం కార్యదర్శి జగ్గు నాయుడు సంచలన ఆరోపణలు చేశారు. ఎంపీ భరత్ భూదోపిడిని అరికట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వేల కోట్ల భూములు దోచుకోవడానికా మీకు ప్రజలు ఓట్లు వేసిందని ప్రశ్నించారు.జగ్గు నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంపీ భరత్ కబ్జా చేశారు. భూమి విలువ సుమారు రూ.5000 కోట్లు ఉంటుంది. ఎంపీ భరత్ భూ దోపిడిని అరికట్టాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టరాదు. ఎన్నికలకు ముందు విశాఖలో భూములను కాపాడుకుంటామని కూటమి పార్టీలు చెప్పాయి. వేల కోట్ల భూములు దోచుకోవడానికా మీకు ప్రజలు ఓట్లు వేసింది. పేదవాడికి 60 గజాలు భూమి ఇవ్వడానికి సవాలక్ష ఆంక్షలు పెట్టారు. ఎంపీ భరత్‌కు ఎలా ఇస్తున్నారు' అని ప్రశ్నించారు.కాగా, విశాఖలో అత్యంత విలువైన రుషికొండ ప్రాంతంలో తన బంధుగణం కబ్జా చేసి ఆక్రమించిన విలువైన ప్రభుత్వ భూమిని దోచిపెట్టేందుకు చంద్రబాబు తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. తన బావమరిది అయిన బాలకృష్ణ చిన్న అల్లుడు, తన తనయుడు నారా లోకేశ్ తోడల్లుడు, విశాఖ ఎంపీ భరత్‌కు చెందిన గీతం యూనివర్సిటీ కబ్జాలకు పాల్పడి ఆక్రమించుకున్న 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని కానుకగా కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేశారు. విశాఖ నడిబొడ్డున ఉన్న అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూములను గీతం వర్సిటీకి కట్టబెట్టేందుకు జీవీఎంసీ వేదికగా కుట్రలకు తెర తీశారు. ఈ భూ సంతర్పణకు జీవీఎంసీ చివరి పాలక వర్గ సమావేశాన్ని వేదికగా చేసుకున్నారు. ఈ నెల 30న జరిగే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో దీనికి ఆమోద ముద్ర వేసేందుకు అజెండాలో 15వ అంశంగా చేర్చారు. ఎకరం రూ.100 కోట్లు చొప్పున రూ.5 వేల కోట్లకు పైగా విలువైన 54.79 ఎకరాల ప్రభుత్వ భూములను గీతం సంస్థలకు ధారాదత్తం చేయాలని నిర్ణయించారు.

# విశాఖలో అప్పనంగా భూముల ధారాదత్తం

## గీతం ఆధీనంలో 5వేల కోట్ల విలువైన భూములు

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి గుడివాడ

**విశాఖపట్టణం,జనవరి24 (తెలంగాణ వీణ):**

ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన ప్రజాస్వామ్య బద్ధంగా జరగడం లేదని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అత్యంత విలువైన భూములు విశాఖలో ఉండగా ఆ ప్రాంతానికి చెందిన 57 ఎకరాల అత్యంత విలువైన భూములను ఉర్సా కంపెనీకి ప్రభుత్వం ధారదత్తం చేసిందన్నారు. ఎన్నికల ముందు భూములు కాపాడతామని అబద్ధం చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు భూములు దోచుకుంటున్నారని మండిపడ్డారు. శనివారం ఆయన విశాఖ నుంచి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. విశాఖపట్నంలో రూ. 5వేల కోట్ల విలువైన భూమి అక్కడి గీతం సంస్థ ఆధీనంలో ఉందన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు అత్యంత విలువైన భూములు కట్టబెట్టడం ఏంటని దీనిపై ప్రజలకు ప్రభుత్వం ఖచ్చితంగా సమాధానం చెప్పి తీరాల్సిందేనని తేల్చిచెప్పారు. ప్రభుత్వ భూములను అన్యక్రాంతంగా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం న్యాయం కాదని అందుకే దీని కోసం వైస్సార్సీపీ ప్రజల తరపున పోరాటం చేస్తుందని ఎన్నిరకాల ఇబ్బందులు పెట్టిన వెనక్కితగ్గేది లేదని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు.

# గొలుసు చోరీ చేస్తుండగా ప్రతిఘటించిన మహిళ

## రెచ్చిపోయిన కత్తితో దాడి చేసిన దొంగ

**ఒంగోలు,జనవరి24 (తెలంగాణ వీణ):**

ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో పట్టపగలు గొలుసు దొంగ రెచ్చిపోయాడు. చోరీకి యత్నించగా..ప్రతిఘటించిన మహిళపై కత్తితో దాడికి యత్నించాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఒంగోలులోని మంగమూరి రోడ్డులో కిరాణా దుకాణంలో సరకులు కొనుగోలు చేస్తున్న మహిళ మెడలో బంగారు గొలుసు తెంచుకుని పరారయ్యేందుకు ఓ దొంగ యత్నించాడు. ఆ దొంగను.. మహిళల ప్రతిఘటించడంతో ఆమెపై కత్తితో దాడి చేశాడు. అనంతరం పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితుడిని స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి అదుపులోకి తీసుకున్నారు. గంజాయి మత్తులో నిందితుడు విచిత్రంగా ప్రవర్తించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

# వేగంగా ఆటోను ఢీకొన్న టూవీలర్


## ప్రమాదంలో ఆటోలోని మహిళ మృతి

**గుంటూరు,జనవరి24 (తెలంగాణ వీణ):**

గుంటూరు జిల్లా మండలంలోని నిడుముక్కల గ్రామ శివారులో కోళ్ల ఫారం వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు నుంచి మోతదక గ్రామానికి వెళ్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం అతివేగంతో వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఓ మహిళ (53) అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరు మహిళలకు, ఆటో డ్రైవర్‌తోపాటు.. ద్విచక్రవాహనం మీద ఉన్న యువకుడు, ఇద్దరు విద్యార్థినులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను గుంటూరు, అమరావతి ఆస్పత్రులకు తరలించారు. గుంటూరులో చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థినుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# ఏప్రిల్ 10న స్వయంభు విడుదల

యంగ్ అండ్ డైనమిక్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిపోయే అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'స్వయంభూ' విడుదల తేదీని చింత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా విడుదలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ ఏడాది వేసవి కానుకగా, ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ పాన్-ఇండియా చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా కోసం నిఖిల్ పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఒక యోధుడి పాత్రలో పరకాయ ప్రవేశం చేయడానికి ఆయన తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు. కేవలం ఫిజిక్ మాత్రమే కాకుండా, యుద్ధ సన్నివేశాల్లో సహజత్వం కోసం విదేశాల్లో కత్తిసాము, గుర్రపు స్వారీ ,విలువిద్యలో ప్రత్యేక శిక్షణ పొందారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో విజువల్స్ హాలీవుడ్ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటాయని సమాచారం. అయితే తాజాగా నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లింప్స్ ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సినిమాపై అంచనాలను మరో మెట్టు ఎక్కించింది. ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతున్న ఈ చారిత్రక గాథ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.







# బాలకృష్ణ, గోపీచంద్ కాంబినేషన్‌లో 111వ సినిమా

## మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్

నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ అంటేనే బాక్సాఫీస్ వద్ద మాస్ జాతర మొదలైనట్లే. 'వీరసింహా రెడ్డి' వంటి భారీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న 111వ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. అయితే, ఈ సినిమా షూటింగ్ విషయంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న సస్పెన్స్‌కు ఇప్పుడు తెరపడింది. మొదట ఈ ప్రాజెక్ట్‌ను సుమారు రూ.170 కోట్ల భారీ బ్జడెట్‌తో ఒక చారిత్రక నేపథ్యం ఉన్న కథతో చేయాలనుకున్నారు. కానీ, ప్రస్తుతం మారిన మార్కెట్ పరిస్థితులు, బ్జడెట్ లెక్కల దృష్ట్యా ఆ కథను పక్కన పెట్టి, బాలయ్య ఇమేజ్‌కు సరిపోయే పక్కా మాస్ యాక్షన్ కథను గోపీచంద్ సిద్ధం చేశారు. ఇటీవలే దర్శకుడు వినిపించిన ఈ కొత్త కథకు బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, వచ్చే మార్చి నెల నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ 'వృద్ధి సినిమాస్' ధృవీకరించింది. తొలి షెడ్యూల్‌లోనే బాలయ్య మార్క్ అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇక హీరోయిన్ విషయానికి వస్తే, పాత కథ ప్రకారం నయనతారను ఎంపిక చేసినప్పటికీ, ఇప్పుడు కథ మారడంతో ఆమెనే కొనసాగిస్తారా లేక కొత్త హీరోయిన్‌ను తీసుకుంటారా అనే దానిపై సస్పెన్స్ నెలకొంది. ఏదేమైనా, బాలయ్య మార్క్ పవర్‌ఫుల్ డైలాగులు, గోపీచంద్ టేకింగ్ కలిసి మరోసారి బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# నెట్‌ఫ్లిక్స్‌లో 29న ఛాంపియన్ విడుదల




తెలంగాణ రాజకార్లను ఎదురొడ్డిన బైరాన్‌పల్లి గ్రామ కథ ఆధారంగా రోషన్ హీరోగా తెరకెక్కిన పీరియాడిక్ యాక్షన్ మూవీ 'ఛాంపియన్' గత డిసెంబరులో బాక్సాఫీసు ముందుకొచ్చి మంచి టాక్ తెచ్చుకుంది. ఇందులోని గిరగిరతో పాటు పాటలు హిట్ అయ్యాయి. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. 'నెట్‌ఫ్లిక్స్' లో ఈనెల 29 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అనస్వర రాజన్, అవంతిక, రచ్చరవి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇందులోని 'గిర గిర గింగిరాగిరే' పాట విశేషంగా అలరించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతున్న రోజులవి. రజాకార్ల దౌర్జన్యాలకు తెలంగాణ పల్లెలన్నీ చిగురుటాకులా వణికిపోతుండగా.. బైరాన్‌పల్లి లాంటి కొన్ని ఊళ్లు మాత్రం వీరోచితంగా పోరాడుతూ అందరిలో స్వాతంత్య కాంక్ష రగిలించే ప్రయత్నం చేస్తుంటాయి. అదే సమయంలో సికింద్రాబాద్‌కు చెందిన ఆంగ్లో ఇండియన్ కుర్రాడు మైఖేల్ సి.విలియమ్స్ (రోషన్) ఫుట్‌బాల్ ఆటగాడిగా ఎంతో పేరు తెచ్చుకుంటాడు. తన ప్రతిభతో ఇంగ్లాండ్ మాంచెస్టర్ ఫుట్‌బాల్ క్లబ్‌లో ఆడే అవకాశాన్ని అందుకుంటాడు. కానీ, మైఖేల్ తండ్రి నేపథ్యం కారణంగా తను లీగల్‌గా ఆ దేశానికి వెళ్లే దారులు మూసుకుపోతాయి. దీంతో ఎలాగైనా 20 రోజుల్లో ఇంగ్లాండ్‌కు వెళ్లేందుకు అక్రమ మార్గం ఎంచుకుంటాడు. కానీ, దారితప్పి బైరాన్‌పల్లికి వెళతాడు? దానికి కారణమేంటి? ఆ ఊరి వాళ్లతో కలిసి రజాకార్లపై పోరుకు ఎందుకు సిద్ధమయ్యాడు? బైరాన్‌పల్లి గ్రామస్థుల పోరాటాన్ని అణగదొక్కి.. వాళ్లను అంతం చేసేందుకు ఖాసిం రజ్వీ రంగంలోకి దింపిన బాబు దేశ్‌ముఖ్ (సంతోష్ ప్రతాప్)తో మైఖేల్‌కు ఉన్న విరోధం ఏంటి? అన్నది మిగతా కథ.

# రాజాసాబ్ నుంచి సహానా సహానా వీడియో సాంగ్ విడుదల

సంక్రాంతి కానుకగా బాక్సాఫీసు ముందుకొచ్చిన చిత్రాల్లో 'ది రాజాసాబ్' ఒకటి. ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కించిన చిత్రమిది. ఇందులోని మెలొడీ 'సహానా సహానా' ఫుల్ వీడియో విడుదలైంది. ప్రభాస్- నిధి అగర్వాల్‌పై రూపొందించిన సాంగ్ ఇది. ఈ చిత్రం మంచి టాక్‌తో ప్రభాస్ మేనరిజాన్ని బాగా ఎలివేట్ చేసింది. మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినమా థియేటర్లలో ఆడుతోంది.



# దురంధర్‌ను మించిన బోర్డర్-2

దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన 'బోర్డర్ 2' తొలిరోజు కలెక్షన్ల విషయంలో 'ధురంధర్' ను బీట్ చేసింది. శుక్రవారం విడుదలైన 'బోర్డర్ 2' అదే రోజు.. భారతీయ బాక్సాఫీసు వద్ద రూ.32 కోట్లు (నెట్) కలెక్షన్లు రాబట్టింది. 'ధురంధర్' తొలిరోజు కలెక్షన్లు రూ.28.60 కోట్లు మాత్రమే. సన్నీ దేవోల్, వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహాన్ శెట్టి ప్రధాన పాత్రల్లో అనురాగ్ సింగ్ 'బోర్డర్ 2'ను తెరకెక్కించారు. 1971 ఇండో - పాక్ యుద్ధం నేపథ్యంలో జేపీ దత్తా తెరకెక్కించిన 'బోర్డర్'కు కొనసాగింపుగా వచ్చింది. ఈ సీక్వెల్ 28 ఏళ్ల తర్వాత వచ్చినా ప్రేక్షకాదరణ పొందడం విశేషం. ఈ సినిమా 1971 యుద్ధం తర్వాత జరిగిన మరో కీలకమైన సరిహద్దు పోరాటం చుట్టూ తిరుగుతుంది. మొదటి భాగంలో కేవలం ఆర్మీ పోరాటాన్ని మాత్రమే చూపిస్తే.. ఈసారి ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సంయుక్తంగా చేసిన త్రిముఖ పోరును కళ్లకు కట్టినట్లు ఉద్వేగభరితంగా చూపించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబరు 5న విడుదలైన ఈ సినిమా రూ.1300? కోట్లు రాబట్టింది. అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ చిత్రాల జాబితాలో రెండో స్థానం, అత్యధిక కలెక్షన్లు రాబట్టిన భారతీయ సినిమా లిస్ట్‌లో నాలుగులో స్థానంలో నిలిచింది. తొలిరోజు కలెక్షన్ల హవాని బట్టి ఈ 'ధురంధర్' రికార్డును 'బోర్డర్ 2' అధిగమించే అవకాశాలున్నాయని సినీ వర్గాల టాక్.





# హీరోలుగా ఎంట్రీ ఇస్తున్న డీఎస్పీ, లోకేశ్ కనగరాజ్

తెర వెనక సత్తా చాటిన ఎందరో సాంకేతిక నిపుణులు, డైరెక్టర్లు తెర పైనా సందడి చేశారు. నటులుగానూ తమదైన ముద్ర వేశారు. ఇదే దారిలో ఇప్పుడు మరికొందరు హీరోలుగా పరిచయం కానున్నారు. రెండు దశాబ్దాలకు పైగా తన సంగీతంతో శ్రోతలను ఉర్రూతలూగిస్తున్న దేవిశ్రీ ప్రసాద్ ఎల్లమ్మ' మూవీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. డప్పు కళాకారుడిగా ఆయన నటిస్తున్నారు. 'బలగం' తర్వాత వేణు యెల్దండి తెరకెక్కిస్తున్న చిత్రమిది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంగీతం కూడా డీఎస్పీనే అందిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. 'ఖైదీ', 'విక్రమ్' తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకులనూ థ్రిల్ చేసిన కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ'. వామికా గబ్బీ హీరోయిన్. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్- యాక్షన్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'టూరిస్ట్ ఫ్యామిలీ'తో ప్రేక్షకులతోపాటు సినీ ప్రముఖుల దృష్టిని ఆకర్షించిన మలయాళ దర్శకుడు అభిషన్ జీవింత్ ఈ మూవీలో ఓ పాత్ర పోషించిన ఆయన.. 'విత్ లవ్' తో హీరోగా మారారు. ఈ రొమాంటిక్ డ్రామాలో అనస్వర రాజన్ హీరోయిన్. మదన్ దర్శకుడు. ఈ సినిమా ఫిబ్రవరి 6న తెలుగులోనూ విడుదల కానుంది. కొరియోగ్రాఫర్ యశ్ హీరోగా 'ఆకాశం దాటి వస్తావా' సినిమాని 'దిల్ రాజు ప్రొడక్షన్స్' సంస్థ గతంలో ప్రకటించింది. ఈ మేరకు ఓ వీడియోనూ విడుదల చేసింది. కానీ, తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. ఈ విభిన్న ప్రేమకథా చిత్రానికి శశికుమార్ దర్శకుడు. ÷ట్ మాస్టర్ పీటర్ హెయిన్ మూవీ కూడా అంతే. అనౌన్స్ చేసి చాలాకాలమైనా మరో అప్‌డేట్ లేదు. ఈ చిత్రానికి మా వెట్రి దర్శకుడు. టైటిల్ ఇంకా ఖరారు కాలేదు.



# ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైన అనుపమ 'లాక్‌డౌన్'.. రిలీజ్ డేట్ ఫిక్స్!




మలయాళ నటి అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన ఎమోషనల్ థ్రిల్లర్ 'లాక్‌డౌన్' ఎట్టకేలకు విడుదల తేదీని ప్రకటించింది. ఏఆర్ జీవా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం గతేడాదే విడుదల కావాల్సి ఉన్నా, తమిళనాడులో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలు మరియు కొన్ని సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ సినిమా కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. 'ప్రతి నిరీక్షణ వెనుక ఒక బలమైన కారణం ఉంటుంది' అనే సందేశంతో ఈ నెల 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు స్పష్టం చేసింది. ఈ చిత్రంలో అనుపమ 'అనిత' అనే మధ్యతరగతి యువతిగా పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనుంది. కరోనా లాక్‌డౌన్ కాలంలో సామాన్యులు ఎదుర్కొన్న చేదు అనుభవాలు, ముఖ్యంగా ఒక యువతి ఒంటరిగా క్లిష్ట పరిస్థితులను ఎలా ఎదుర్కొంది అనే యదార్థ గాథ ఆధారంగా ఈ సినిమాను మలిచారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ సినిమాపై భారీ అంచనాలను పెంచగా, నాయికా ప్రాధాన్యత ఉన్న ఈ చిత్రం అనుపమ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## [illegible]



భారత స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్ దాదాపు 3 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జట్టులోకి తిరిగి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇషాన్ కిషన్ టీమిండియాలో భాగమయ్యాడు. మొదటి టీ20 మ్యాచ్‌లో విఫలమయ్యాడు, కానీ రెండవ టీ20లో అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. అతడి ఇన్నింగ్స్ సాధారణమని కొట్టిపారేయలేం. ఎందుకంటే ఇలాంటి ఇన్నింగ్స్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ మీద ఒత్తిడి పెంచుతాయి. జట్టులో అసలుసిసలైన వికెట్ కీపర్ బ్యాటర్ కోసం టీమిండియా చాలా ఏళ్ల నుంచి వెతుకుతోంది. మరోవైపు వీరిద్దరూ టీ20 వరల్డ్ కప్ కోసం ఎంపికైన ఆటగాళ్లు. కనుక శాంసన్ విఫలం కావడంతో బీసీసీఐ వరల్డ్ కప్ లో ఇషాన్ కిషన్ కు ఛాన్స్ ఇవ్వనుందని ప్రచారం జరుగుతోంది. శుక్రవారం రాయ్‌పూర్‌లో జరిగిన సిరీస్‌లోని రెండవ టీ20లో ఇషాన్ కిషన్ కేవలం 32 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 76 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. మరోవైపు, సంజూ శాంసన్ సిరీస్‌లోని రెండు మ్యాచ్‌లలోనూ విఫలమయ్యాడు. అతను 2 మ్యాచ్‌లలో వరుసగా 10, 06 పరుగులు చేశాడు. ఇషాన్ ఈ ఇన్నింగ్స్ 2026 టీ20 ప్రపంచ కప్ లో జట్టు ఈక్వేషన్‌ను మార్చే అవకాశం ఉంది. ఇంకా చెప్పాలంటే వికెట్ కీపర్ బ్యాటర్ స్థానానికి తుది జట్టులో రేసులో ఉన్నానని ఇషాన్ కిషన్ సంకేతాలు ఇచ్చాడు. మరోవైపు శాంసన్ వరుస మ్యాచ్ లలో విఫలమవుతూ ఏదో రోజు పెద్ద ఇన్నింగ్స్ ఆడతాడని విమర్శలు సైతం ఉన్నాయి. సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ ఇద్దరూ టీ20 ప్రపంచ కప్ కోసం ఎంపికైన ఇండియా ఆటగాళ్లు అని తెలిసిందే. పొట్టి ప్రపంచ కప్ కంటే ముందు భారత్ ఆడే సిరీస్ న్యూజిలాండ్‌తో జరుగుతోంది. ఈ టీ20 సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లలో ఇషాన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. రెండవ టీ20లో ఇషాన్ అద్భుతమైన బ్యాటింగ్‌తో ఓపెనింగ్ చేసేందుకు శాంసన్‌కు గట్టి పోటీ ఇస్తున్నాడు. ఈ ఫామ్‌తో ఇషాన్ కిషన్ టీ20 ప్రపంచ కప్‌లో ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేయవచ్చు. లేదా శాంసన్ ను పక్కనపెట్టి ఇషాన్ కిషన్‌కు తుది జట్టులో అవకాశం వచ్చినా ఆశ్చర్యం అక్కర్లేదు. ఇషాన్ ఓపెనింగ్‌కు వస్తే, మిడిల్ ఆర్డర్‌లో శాంసన్‌కు చోటు కష్టం కావచ్చు. ఇషాన్ కిషన్ కూడా వికెట్ కీపర్, దీని కారణంగా సంజుకు సరైన ప్రత్యామ్నాయంగా మారవచ్చు. ఈ పరిస్థితిలో శాంసన్ ప్రతి మ్యాచ్‌లోనూ రాణించక తప్పదు. రాబోయే ప్రపంచ కప్‌లో మరోసారి సంజూకు అవకాశాలు సన్నగిల్లే ఛాన్స్ ఉంది. 2024 టీ20 ప్రపంచ కప్‌లో కూడా సంజూ గురించి ఆలోచించినా పంత్ ఫాం, ఆటను చూసి అతడికి ఛాన్స్ ఇచ్చి, శాంసన్‌ను బెంచ్‌కు పరిమితం చేశారు. ఆ టోర్నమెంట్‌లో ఏ మ్యాచ్‌లోనూ ప్లేయింగ్ 11లో భాగం కాలేదు. ఇషాన్ కిషన్ డాషింగ్ ఇన్నింగ్స్ ఆడగలడు. టీ20 ఇంటర్నేషనల్ కెరీర్ లో ఇప్పటివరకు 34 మ్యాచ్‌లు ఆడాడు. ఈ


## మళ్లీ రెచ్చిపోయిన హార్దిక్..



టీమిండియా ఆటగాళ్లు మైదానంలో ఎంత దూకుడుగా ఉంటారో, కొన్నిసార్లు మైదానం బయట కూడా అంతే వేడిని ప్రదర్శిస్తుంటారు. తాజాగా రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20కి ముందు హార్దిక్ పాండ్యాకు సంబంధించిన ఒక వీడియో చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు హార్దిక్ ప్రాక్టీస్ కోసం మైదానంలోకి వస్తున్న సమయంలో, అక్కడ ఉన్న కామెంటేటర్ మురళీ కార్తీక్‌తో ఏదో విషయంలో వాగ్వాదానికి దిగాడు. మొదట సాధారణంగా మొదలైన వీరి సంభాషణ, కొద్దిసేపటికే సీరియస్ చర్చగా మారింది. హార్దిక్ ముఖ కవళికలు చూస్తుంటే అతను చాలా కోపంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.వైరల్ అవుతున్న వీడియోను గమనిస్తే.. హార్దిక్ మాట్లాడుతూ దూరం వెళ్లిపోవడం, మళ్ళీ వెనక్కి వచ్చి మురళీ కార్తీక్ దగ్గర నిలబడి గట్టిగా ఏదో చెప్పడం కనిపిస్తుంది. మురళీ కార్తీక్ కూడా తన వాదనను వినిపించడానికి ప్రయత్నించినప్పటికీ, హార్దిక్ ఏమాత్రం తగ్గలేదు. ఈ వీడియోను షేర్ చేసిన క్రికెట్ సెంట్రల్ అనే ఎక్స్ ఖాతా.. "రాయ్‌పూర్‌లో రెండో టీ20 ప్రారంభానికి ముందు హార్దిక్ పాండ్యా, మురళీ కార్తీక్ మధ్య పెద్ద గొడవ జరిగింది" అని పేర్కొంది. అయితే ఈ గొడవకు గల అసలు కారణం ఏమిటనేది మాత్రం ఇంకా అధికారికంగా తెలియలేదు. కేవలం అది సరదా చర్చా లేక నిజంగానే విభేదాలా అన్నదానిపై స్పష్టత లేదు. మరోవైపు న్యూజిలాండ్ సిరీస్‌లో హార్దిక్ పాండ్యా తన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. నాగ్‌పూర్‌లో జరిగిన తొలి టీ20లో బ్యాట్‌తో 25 పరుగులు చేయడంతో పాటు బౌలింగ్‌లో ఒక వికెట్ తీశాడు. ఇక రాయ్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో టీమ్ ఇండియా టాప్ ఆర్డర్ బ్యాటర్లు లక్ష్యాన్ని త్వరగా ముగించడంతో హార్దిక్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ, బౌలింగ్‌లో ఒక కీలక వికెట్ పడగొట్టి తన వంతు సహకారం అందించాడు. ఈ గొడవ వీడియోపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు హార్దిక్ వైఖరిని తప్పుపడుతుంటే, మరికొందరు మురళీ కార్తీక్ ఏమైనా అనవసరమైన ప్రశ్నలు అడిగి ఉంటారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా హార్దిక్ మైదానంలో తన సహచర ఆటగాళ్లపై, ప్రత్యర్థులపై కోపం ప్రదర్శించిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు ఒక సీనియర్ మాజీ క్రికెటర్‌తో ఇలా వ్యవహరించడం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ వివాదంపై అటు హార్దిక్ కానీ, ఇటు మురళీ కార్తీక్ కానీ ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

## స్మృతి మంధాన పెళ్లి రద్దుపై సంచలన ఆరోపణలు

టీమిండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ కంపోజర్ పలాష్ ముచ్చల్ పెళ్లి రద్దు కావడం వెనుక అత్యంత దిగ్భ్రాంతికరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారంపై స్మృతి బాల్య మిత్రుడు విధాన మానే చేసిన సంచలన ఆరోపణలు ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. నవంబర్ 23, 2025న మహారాష్ట్రలోని సాంగ్లీలో స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్‌ల వివాహం ఘనంగా జరగాల్సి ఉంది. కానీ పెళ్లి రోజే ముహూర్తం ఆగిపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అప్పట్లో స్మృతి తండ్రికి ఆరోగ్యం క్షీణించి ఆస్పత్రిలో చేరడం వల్లే పెళ్లి వాయిదా పడిందని భావించారు. కానీ అసలు కారణం అది కాదని, పలాష్ ముచ్చల్ మోసం చేయడమేనని ఇప్పుడు తేలింది. స్మృతి మంధాన చిన్ననాటి స్నేహితుడు విధాన మానే ఓ ఇంటర్వ్యూలో పలాష్‌పై సంచలన ఆరోపణలు చేశారు. "పెళ్లి వేడుకలు జరుగుతున్న సమయంలో పలాష్ మరో మహిళతో కలిసి పడకగదిలో రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. ఆ దృశ్యాన్ని చూసి మేమంతా షాక్ అయ్యాం. ఆ సమయంలో అక్కడ ఉన్న భారత మహిళా క్రికెటర్లు ఆగ్రహంతో పలాష్‌ను చితకబాదారు" అని విధాన మానే వెల్లడించారు.కేవలం స్మృతిని మోసం చేయడమే కాకుండా, పలాష్ తన దగ్గర నుంచి కూడా భారీగా డబ్బులు వసూలు చేశాడని విధాన మానే ఆరోపించారు. ఒక సినిమా నిర్మిస్తానని చెప్పి పలాష్ తన దగ్గర రూ. 40 లక్షలు తీసుకున్నాడని, కానీ ఇప్పటివరకు సినిమా తీయలేదని, డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. పెళ్లి రద్దు అయినప్పటి నుంచి పలాష్ తన ఫోన్ కాల్స్ ఎత్తడం లేదని, అతను ఓ పెద్ద మోసగాడని విధాన మానే మండిపడ్డారు.స్మృతి మంధాన కుటుంబం ఈ ఘటనతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. పలాష్ పెళ్లి చేసుకుని సాంగ్లీలోనే స్థిరపడతాడని తాము ఆశించామని, కానీ అతని అసలు స్వరూపం బయటపడటంతో స్మృతి తండ్రి మనస్తాపానికి గురై అనారోగ్యం పాలయ్యారని సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం స్మృతి ఈ చేదు జ్ఞాపకాల నుంచి కోలుకోవడానికి ప్రయత్నిస్తోంది.





## సూర్య అసలు కోచ్ గంభీర్ కాదు..

రాయ్‌పూర్ వేదికగా న్యూజిలాండ్ జట్టుతో జరిగిన రెండో టీ20లో 37 బంతుల్లోనే 82 పరుగులు చేసి భారత్‌కు అద్భుత విజయాన్ని అందించాడు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్. దాదాపు 468 రోజుల తర్వాత టీ20ల్లో అర్ధ శతకం సాధించిన సూర్య కుమార్ యాదవ్.. తన ఫామ్‌పై వస్తున్న విమర్శలకు గట్టి సమాధానమిచ్చాడు. అయితే ఈ ఘనత సాధించిన తర్వాత సూర్య తన భార్య దేవిషా శెట్టి గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.బీసీసీఐ షేర్ చేసిన ఓ వీడియోలో ఇషాన్ కిషన్‌తో మాట్లాడుతూ సూర్యకుమార్ యాదవ్ ఇలా అన్నాడు. "మనం ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ ఒక కోచ్ కూర్చుని ఉంటారు. ఆ కోచ్ మరెవరో కాదు.. మనం పెళ్లి చేసుకున్న వ్యక్తి (భార్య). నా ఆటను ఆమె చాలా దగ్గర నుండి గమనిస్తుంది. నా మనసులో ఏం నడుస్తుందో ఆమెకు బాగా తెలుసు." అని సూర్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు."నువ్వు క్రీజులోకి వెళ్లిన తర్వాత కొంచెం సమయం తీసుకో.. తొందరపడకు అని దేవిషా నాకు ఎప్పుడూ చెబుతుంటుంది. ఆ సలహాను నేను పాటించాను. గత మ్యాచ్‌లోనూ, ఈ మ్యాచ్‌లోనూ నేను క్రీజులో సెటిల్ అవ్వడానికి సమయం తీసుకున్నాను. ఫలితం మీ ముందే ఉంది" అని సూర్య వివరించాడు. తన ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతున్న సమయంలో తాను అనుసరించిన వ్యూహాలను కూడా సూర్య పంచుకున్నాడు. "2–3 రోజులు ఇంట్లోనే ఉండి ప్రశాంతంగా గడిపాను. సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉన్నాను. గత మూడు వారాలుగా నెట్స్‌లో తీవ్రంగా శ్రమించాను." అని సూర్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఈ మ్యాచ్‌లో భారత్ 1.1 ఓవర్లలోనే 6 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్నప్పుడు సూర్య కుమార్ యాదవ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. 9 ఫోర్లు, 4 సిక్సర్లతో కివీస్ బౌలర్లను చీల్చి చెండాడాడు. 210 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 15.2 ఓవర్లలోనే భారత్ ఛేదించడంలో సూర్య కీలక పాత్ర పోషించాడు.

## కివీస్ బౌలర్ చెత్త రికార్డ్





సూర్య, ఇషాన్ దెబ్బకు కివీస్ బౌలర్? ఖాతాలో అత్యంత చెత్త రికార్డు చేరింది. 23ఏళ్ల పేసర్ జాక్ ఫౌక్స్? ఈ మ్యాచ్?లో పేలవ రికార్డు మూటగట్టుకున్నాడు. ఇంటర్నేషనల్ టీ20 మ్యాచ్?లో (కనీసం 12 బంతులు) అత్యధిక ఎకానమీతో పరుగులు ఇచ్చిన బౌలర్?గా చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. ఫౌక్స్ ఈ మ్యాచ్?లో 3 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఇందులో 22.23 ఎకానమీతో ఏకంగా 67 పరుగులు ఇచ్చుకున్నాడు. అతడు వేసిన మూడు ఓవర్లలో భారత బ్యాటర్లు వరుసగా 24, 25, 18 పరుగులు బాదేశారు. దీంతో ప్రపంచ టీ20 చరిత్రలో అత్యధిక ఎకానమీతో పరుగులు ఇచ్చిన బౌలర్?గా నిలిచాడు. ఈ మ్యాచ్?కు ముందు ఈ చెత్త రికార్డ్ సెర్బియా స్పిన్నర్ డిజిజా పేరిట ఉండేది. అతడు బల్గేరియాపై 3 ఓవర్లలో 63 పరుగులు, 21 ఎకానమీతో పరుగులు సమర్పించుకున్నాడు. ఇందులో ఒక నోబాల్, ఐదు వైడ్లు ఉన్నాయి. తాజా మ్యాచ్?తో ఫౌక్స్ చెత్త రికార్డ్?ను బద్దలు కొట్టాడు. అలా మన బ్యాటర్ల దెబ్బకు ఫౌక్స్? కెరీర్?లోనే ఎప్పటికీ గుర్తుండిపోయే పీడకలగా ఈ మ్యాచ్? నిలిచింది. ఫౌక్స్? వేసిన ఇన్నింగ్స్ మూడో ఓవర్?లో ఒక్క బంతికి 11 పరుగులు వచ్చాయి. ఈ ఓవర్ తొలి బంతిని వేసే క్రమంలో, ఫౌక్స్? కాళ్లు తగిలి నాన్ స్ట్రైకర్? ఎండ్?లో స్టంప్స్? పడ్డాయి. దీంతో అంపైర్ దీన్ని నోబాల్?గా ప్రకటించాడు. ఈ బంతిని క్రీజులో ఉన్న ఇషాన్ బౌండరీ బాదాడు. ఇక ఫ్రీ హిట్?ను అడ్డుకోవాలన్న ప్రయత్నంలో వరుసగా రెండు వైడ్లు సంధించాడు. ఆ తర్వాతి బంతిని ఇషాన్ బౌండరీకి తరలించాడు. దీంతో ఈ ఒక్క లీగల్ బంతికి మొత్తంగా 11 పరుగులు వచ్చాయి. మ్యాచ్? నెగ్గినందుకు సంతోషంగా ఉన్నా, చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులు మాత్రం కొంచెం ఆందోళనకు గురవుతున్నారు. ఎందుకంటే గతేడాది జరిగిన మినీ వేలంలో ఫౌక్స్?ను సీఎస్కే కొనుగోలు చేసింది. అతడిని రూ. 75? లక్షలకు దక్కించుకుంది. అయితే ఈ మ్యాచ్?లో అతడు చెత్త రికార్డ్ నమోదు చేయడంతో ఫ్యాన్స్? కాస్త ఫీల్ అవుతున్నారు. [illegible] ఫౌక్స్? టీ20 క్రికెట్?లో అరంగేట్రం చేశాడు. [illegible] మీడియం పేస్ బౌలింగ్

## టీ20 ప్రపంచకప్పు నుంచి పాక్? తప్పుకుంటుందా?



టీ–20 ప్రపంచకప్పు నుంచి బంగ్లాదేశ్‌ను తప్పిస్తూ ఐసీసీ తీసుకున్న నిర్ణయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) తప్పుబట్టింది. అందుకు నిరసనగా టోర్నీని బహిష్కరించాలని యోచిస్తోంది. ప్రపంచకప్పులో పాల్గొనడంపై తమ ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని పీసీబీ ఛైర్మన్ మోసిన్ నఖ్వీ వెల్లడించారు. టోర్నీని బహిష్కరించాలా, లేదా పాల్గొనాలా అనే విషయాన్ని తమ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ముందు ఉంచుతామన్నారు. ప్రస్తుతం ప్రధాని స్వదేశంలో లేరని, వచ్చాక ఆయన సలహా తీసుకుంటామన్నారు.ప్రభుత్వ నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని నఖ్వీ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వద్దంటే అప్పుడు ఐసీసీ మరో జట్టును ఆహ్వానిస్తుందని విమర్శించారు. ప్రపంచ క్రికెట్‌లో బంగ్లాదేశ్ పెద్ద వాటాదారు అని, ఆ జట్టుకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఐసీసీ పక్షపాత నిర్ణయాలు తీసుకుందని నఖ్వీ ఆక్షేపించారు. పాకిస్థాన్, భారత్ కోసం వేదికలను మార్చి వారికి అనుకూలంగా వ్యవహరించినప్పుడు, బంగ్లాదేశ్ విషయంలో అలా ఎందుకు చేయలేదని నఖ్వీ ప్రశ్నించారు.

## సన్‌రైజర్స్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు



దక్షిణాఫ్రికా గడ్డపై జరుగుతున్న లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ అజేయ శక్తిగా ఎదుగుతోంది. జనవరి 23, శుక్రవారం జరిగిన క్వాలిఫైయర్–2 మ్యాచ్‌లో పార్ల్ రాయల్స్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఇప్పటికే రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన సన్‌రైజర్స్, వరుసగా నాలుగోసారి ఫైనల్‌కు చేరడం ఒక రికార్డు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఎంత బలంగా ఉంటుందో, సౌతాఫ్రికా లీగ్‌లో సన్‌రైజర్స్ అంతటి ఆధిపత్యాన్ని కనబరుస్తోంది. ఈ మ్యాచ్‌లో 21 ఏళ్ల యువ ఆల్‌రౌండర్ జేమ్స్ కోల్స్ సన్‌రైజర్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొదట బ్యాటింగ్ చేసిన పార్ల్ రాయల్స్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి కేవలం 117 పరుగులు మాత్రమే చేయగలిగింది. సన్‌రైజర్స్ బౌలర్ ముత్తుస్వామి 3 వికెట్లతో కివీస్ బ్యాటర్లను వణికించగా, కోల్స్ పొదుపుగా బౌలింగ్ చేసి ఒక వికెట్ తీశాడు. అనంతరం 118 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కాస్త తడబడింది. అయితే ఐదో నంబర్‌లో వచ్చిన జేమ్స్ కోల్స్ కేవలం 19 బంతుల్లోనే 45 పరుగులు (4 ఫోర్లు, 3 సిక్సర్లు) బాది మ్యాచ్‌ను కేవలం 11.4 ఓవర్లలోనే ముగించేశాడు.జట్టు విజయం ఖాయం కాగానే వీఐపీ బాక్స్‌లో ఉన్న కావ్య మారన్ ఆనందంతో ఉప్పొంగిపోయారు. స్టేడియంలో గెంతులేస్తూ తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆమె, వెంటనే పక్కనే ఉన్న తన తండ్రి, సన్ గ్రూప్ అధినేత కళానిధి మారన్‌ను ఆప్యాయంగా హత్తుకున్నారు. సాధారణంగా కళానిధి మారన్ మ్యాచ్‌లకు రావడం చాలా అరుదు, కానీ ఈ కీలక పోరును చూడటానికి ఆయన రావడమే కాకుండా, తన కుమార్తె పడుతున్న ఆరాటాన్ని, జట్టు సాధించిన విజయాన్ని చూసి మురిసిపోయారు. ఈ ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. గత మూడు సీజన్లలో ఫైనల్స్ ఆడి రెండుసార్లు ట్రోఫీ గెలిచిన సన్‌రైజర్స్, ఈసారి కూడా టైటిల్ గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని పట్టుదలతో ఉంది. జట్టులో సీనియర్లతో పాటు యువ ఆటగాళ్లు కూడా ఫామ్‌లో ఉండటం కావ్యా మారన్ నమ్మకాన్ని రెట్టింపు చేస్తోంది. దక్షిణాఫ్రికా లీగ్‌లో తన జట్టు సాధిస్తున్న విజయాలు చూసి ఐపీఎల్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్యాన్స్ కూడా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇదే ఊపును ఫైనల్‌లోనూ కొనసాగించి మూడోసారి టైటిల్ గెలవాలని సన్‌రైజర్స్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.


Edited & Printed by:Vulloju Srinivas Published & Owned by:Shabari Media HousePlot No. 596/B, Defence Colony Malkajgiri, Medchal District Telangana, India
RNI No.: TGTEL/25/A4103 Contact:Mobile: 9848588616 Email: vsrinivasetv@gmail.com